FOR ADS.....
ఆకాంక్ష
CONTACT :
8333818121

తొలి ఆకాంక్ష
TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :113 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ శనివారం- 13 -డిసెంబర్ - 2025

ఇండిగో సంక్షోభం... రంగంలోకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా

అంతర్గత లోపాల కారణంగా వందలాది విమానాలను రద్దు చేసిన ఇండిగో సంస్థ కార్యకలాపాలపై దృష్టి సారించిన డీజీసీఏ పోటీ నిబంధనలను ఉల్లంఘించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న సీసీఐ

అమరావతి : ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రంగంలోకి దిగింది. అంతర్గత లోపాల కారణంగా ఇండిగో వందలాది విమానాలను రద్దు చేయడంతో డీజీసీఏ దర్యాప్తు జరుపుతోంది.

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పడిపోయినట్లు వెల్లడి ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికం

నేను కూడా సీఎం అవుతా...

ఒక్కొక్కరి తోలు తీస్తా

- బీఆర్ఎస్ నేతలను గుంటనక్కలతో పోల్చిన కవిత
- అవినీతి చిట్టా విప్పుతానంటూ హెచ్చరిక
- తాను హరీశ్ ను విమర్శిస్తే బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని మండిపాటు

సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ
డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

- తెలంగాణ రైజింగ్ విజన్ అద్భుతమన్న డాక్టర్ నోరి
- లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చారిత్రాత్మక విజయమని ప్రశంస
- రేవంత్ పాలన, స్థిరత్వంపై విశ్వాసానికి ఇది నిదర్శనమని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025ను విజయవంతంగా నిర్వహించడంపై ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. ఈ సమ్మిట్ చారిత్రాత్మక విజయమని పేర్కొంటూ ఆయన ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. డీప్‌టెక్, గ్రీన్‌ఎనర్జీ, లైఫ్ సైన్సెస్ వంటి కీలక రంగాల్లో భారీగా పెట్టుబడులు రావడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు రావడం సీఎం రేవంత్ పాలన, రాష్ట్రంలో నెలకొన్న స్థిరత్వం, భవిష్యత్తుపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని డాక్టర్ నోరి తన లేఖలో కొనియాడారు. ఈ పెట్టుబడులు 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌కు అద్దం పడుతున్నాయని, ప్రపంచ వేదికపై తెలంగాణ సత్తా చాటడానికి మిగతా..2లో

టాలీవుడ్‌కు మంత్రి
కోమటిరెడ్డి హెచ్చరిక

- పేదలపై భారం మోపలేమన్న మంత్రి
- సామాన్య కుటుంబం సినిమాకు వెళ్లాలంటే ధరలు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం- లేకుంటే ప్రమాదంలో కోట్లాది మంది

దేశ రాజధానితోపాటు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రం పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ ఆందోళన

ఢిల్లీ : దేశంలోని ప్రధాన నగరాలన్నీ విషపూరిత గాలితో కమ్ముకున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని, కోట్లాది మంది పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ సమస్య రాజకీయాలకతీతమైందని, ప్రభుత్వం మిగతా..2లో

వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు
పవన్ కల్యాణ్ ఘనసత్కారం

ప్రపంచ కప్ గెలిచిన అంధుల జట్టుతో పవన్ భేటీ

- ★ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత
- ★క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ
- ★కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు

అమరావతి : ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు. విశ్వవిజేతలుగా మిగతా..2లో

జన గణనకు రూ.11,718 కోట్లు
కేటాయించిన కేంద్రం

- జన గణనకు నిధుల కేటాయిస్తూ కేంద్రమంత్రివర్గం ఆమోదం
- రూ.11,718 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

ఢిల్లీ : కేంద్ర కేబినెట్ 2027 జనాభా లెక్కల నిర్వహణ కోసం ?రూ.11,718 కోట్ల

బడ్జెట్?ను ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్? శుక్రవారం తెలిపారు. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 2026-27లో దేశవ్యాప్తంగా 2 దశల్లో జనగణన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి 2021లోనే జనగణన జరగాల్సి ఉంది. కానీ ఆనాడు కొవిడ్-19 మహమ్మారి విజృంభించడంతో జనాభా లెక్కల సేకరణను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తదుపరి జనగణన 2027లో జరుగుతుందని

కుదుటపడిన 'ఇండిగో' సంక్షోభం
శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్

శీతాకాల పొగమంచు వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమీక్ష

అమరావతి : ఇండిగో సంక్షోభం వల్ల వేల సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇండిగో సంక్షోభం ఇప్పుడిప్పుడే కుదుటపడుతుండగా, పౌరవిమానయాన శాఖకు శీతాకాలం రూపంలో మరో సవాల్ ఎదురుకాబోతోంది. శీతాకాలంలో ఏర్పడే పొగమంచు ప్రభావం విమాన సర్వీసులపై తీవ్రంగా పడుతోంది. ఈ క్రమంలో పొగమంచు వల్ల ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి ఎయిర్?లైన్స్?తో పాటు డీజీసీఏ, ఏఏఐ, సీఐఎస్ఎఫ్ వంటి నిర్వహణ సంస్థలతో సమీక్ష నిర్వహించారు. మిగతా..2లో

ఉప్పల్ స్టేడియంలో మెస్సీ,
సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్

మ్యాచ్‌కు ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడి
మ్యాచ్ కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
టిక్కెట్లు ఉన్నవారు మాత్రమే మ్యాచ్‌కు రావాలని సూచన

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రేపు రాత్రి 7 గంటలకు జరగనున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గ్లోబల్ సాకర్ లెజెండ్ లియోనెల్ మెస్సీతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 'మెస్సీ గోట్ ఇండియా' టూర్‌లో భాగంగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌ల కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడించారు. టిక్కెట్లు కలిగిన వారు మాత్రమే మ్యాచ్‌కు హాజరుకావాలని సూచించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో 34 చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మెస్సీ రేపు సాయంత్రం 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటాడు. అక్కడి నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, అక్కడి నుంచి ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలను ఖరారు చేశారు. రేపు రాత్రి మెస్సీ ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే బస చేయనున్నాడు.

8 వేలు కాదు,
25 వేల ఉద్యోగాలు...

- ★సీఎం చంద్రబాబు ప్రతిపాదనకు ఒప్పుకున్న కాగ్నిజెంట్
- ★విశాఖలో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ★సీఎం విజ్ఞప్తితో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని సీఈఓ ప్రకటన
- ★విశాఖను టెక్నాలజీ కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం
- ★కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ కంపెనీల కార్యకలాపాలకు శ్రీకారం
- ★కొత్త కంపెనీల రాకతో రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు

అమరావతి : పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన విశాఖపట్నం, ఇప్పుడు టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో బలమైన ఐటీ పర్యావరణ వ్యవస్థను (ఎకో సిస్టం) నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు విశాఖకు

మొదటి పేజి తరువాయి

విశాఖ నగరాలతో కాదు...

ప్రపంచంతో పోటీ పడుతోంది

ఈ పెట్టుబడి ద్వారా తొలుత 8 వేల మందికి, భవిష్యత్తులో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందితో తాత్కాలిక క్యాంపస్‌ను కూడా ప్రారంభించామని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, కాగ్నిజెంట్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మధ్య బలమైన భాగస్వామ్యానికి ఆరంభమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారిస్తుందని, తద్వారా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, మన యువత కలలకు, భవిష్యత్తుకు వేదిక అని అన్నారు.

యువతకు పిలుపు.. చంద్రబాబు, మోదీ స్ఫూర్తి

కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని 25 ఏళ్ల యువకుల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్, విశాఖ, తెలుగు ప్రజలు గర్వపడేలా చేద్దామని అన్నారు.

వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయని పేర్కొంది. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. శుక్రవారం, శనివారం శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. రానున్న రోజుల్లో పొగమంచు పెరిగే అవకాశం ఉందని అన్నారు. శీతల గాలులు, పొగమంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇండిగో సంక్షోభం... రంగంలోకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా

సంస్థ కార్యకలాపాలపై డీజీసీఏ దృష్టి సారించింది. ఇప్పుడు సీసీఐ కూడా రంగంలోకి దిగి, పోటీ నిబంధనలను ఇండిగో ఉల్లంఘించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దేశీయ పౌర విమానయాన రంగంలో ఇండిగో దాదాపు 65 శాతం వాటాను కలిగి ఉంది. ఈ సంస్థ డిసెంబర్ 2 నుంచి వందలాది విమానాలను రద్దు చేసింది. దీంతో కొన్ని వేల మంది తమ ప్రయాణాలు రద్దై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై డీజీసీఏ దర్యాప్తు చేస్తోంది. పెద్ద ఎత్తున విమానాల రద్దుకు అతిపెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉండటమే కారణమా అనే కోణంలో సీసీఐ అంతర్గతంగా పరిశీలిస్తోంది. దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, సుమోటోగా అంశాన్ని సీసీఐ పరిశీలిస్తోందని సీనియర్ అధికారి పీటీఐకి వెల్లడించారు. విమానయాన రంగంలో ఆధిపత్య స్థానం, నిర్దిష్ట మార్గాల్లో ఆధిపత్యం, ఆధిపత్య దుర్వినియోగం వంటి అంశాలను సీసీఐ పరిశీలిస్తోందని సమాచారం. అత్యధిక మార్కెట్ వాటా కలిగి ఉండటం పోటీని ఉల్లంఘించినట్లు కాదు కానీ, ఆ ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేస్తే మాత్రం పోటీ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని సీసీఐ సంబంధిత అధికారి తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు చేసి, పోటీ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించే అవకాశం ఉంటుంది.

సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

ఇది దోహదపడుతుందని వివరించారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ఈ పెట్టుబడులు ప్రజారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతగానో ఉపయోగపడతాయని, క్యాన్సర్ చికిత్సలో తెలంగాణ గ్లోబల్ లీడర్‌గా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి ఒక స్టార్టప్‌గా, మానవ వనరుల అభివృద్ధికి ప్రపంచ కేంద్రంగా మారుతుందుని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అభినందించారు.

నేను కూడా సీఎం అవుతా... ఒక్కొక్కరి తోలు తీస్తా

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నేతలపైనా, బీజేపీపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తే నేతల అవినీతి చిట్టా మొత్తం విప్పుతానని, గుంటనక్కల్లాంటి వారిని వదిలిపెట్టనని తీవ్రంగా హెచ్చరించారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్‌తో కలిసి నేను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేస్తున్నానని అంటున్నారు. అలాంటి గుంటనక్కలకు చెబుతున్నా.. నాపై అనవసరంగా దాడి చేస్తే మీ చిట్టా మొత్తం విప్పుతా. ఇది జస్ట్ టాస్ మాత్రమే, అసలైన టెస్ట్ మ్యాచ్ ముందుంది" అని కవిత వ్యాఖ్యానించారు. తాను కూడా ఏదో ఒకరోజు ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. "ఆడపిల్ల కదా అని తేలిగ్గా తీసుకుంటున్నారేమో.. ఒక్కొక్కరి తోలు తీస్తా. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ జరిపిస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూములను నివాస భూములుగా మార్చారని, ఉద్యమ సమయంలో చాలా మందిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించే... రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు. హరీశ్ రావుపై తాను ఆరోపణలు చేస్తే... బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. తన భర్త ఫొటో చూపిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

టాలీవుడ్‌కు మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.

మొదటి పేజి తరువాయి

8 వేలు కాదు, 25 వేల ఉద్యోగాలు...

తరలివస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. తమ సంస్థ ద్వారా విశాఖలో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగ్నిజెంట్ సంస్థ మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో ఈ అత్యాధునిక క్యాంపస్‌ను నిర్మించనుంది. 2033 నాటికి మూడు దశల్లో నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2026 నాటికి అందుబాటులోకి తీసుకురానున్నారు. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ క్యాంపస్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి భవిష్యత్ సాంకేతికతలపై దృష్టి సారించనున్నారు.

హైదరాబాద్ స్ఫూర్తితో విశాఖ అభివృద్ధి

ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, "మూడు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌లో ఐటీకి పునాదులు వేశాం. ఆ విజన్ కారణంగానే నేడు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఏఐ టెక్నాలజీలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగానే విశాఖను నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ సంస్థలో 85 శాతం మంది ఉద్యోగులు భారతీయులే కావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో ఈ క్యాంపస్‌లో లక్ష మంది ఉద్యోగులు పనిచేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

25 వేల ఉద్యోగాలు... సీఎం చొరవతో కీలక ప్రకటన

ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాగ్నిజెంట్ తొలుత 8 వేల ఉద్యోగాలు కల్పించాల్సి ఉంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందు సీఈఓ రవికుమార్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన చంద్రబాబు, విశాఖ యువత కోసం ఉద్యోగాల సంఖ్యను 25 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కోరికను మన్నించిన రవికుమార్, 25 వేల ఉద్యోగాలు ఇస్తామని ఇవాళ వేదికపైనే ప్రకటించారు. విశాఖకు రావడం తన సొంతింటికి వచ్చినట్టుగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

అభివృద్ధికి చిరునామా విశాఖ

విశాఖ నగరం అత్యుత్తమ కనెక్టివిటీ, నివాసయోగ్యమైన వాతావరణం కలిగి ఉందని సీఎం తెలిపారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరం కూడా ఇదే. 2032 నాటికి విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం," అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఐటీ కంపెనీలకు ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించడం ఒక గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు.

ఒకే రోజు 9 సంస్థలకు శంకుస్థాపనలు

కాగ్నిజెంట్‌తో పాటు టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్వేవేట్, ఫ్లూయెంట్ గ్రిడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్ తదితర కార్యాలయాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సంస్థల ద్వారా రాష్ట్రానికి అదనంగా రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటికే నగరంలో 150కి పైగా టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని, గూగుల్ కూడా త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కుదుటపడిన 'ఇండిగో' సంక్షోభం

శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్

మొదటి పేజి తరువాయి

ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు విమానయాన, నిర్వహణ సంస్థలకు దిశా నిర్దేశం చేశారు. విమాన సర్వీసులపై పొగమంచు ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన ఎస్ఓపీలను అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విమానయాన కార్యకలాపాలను సజావుగా నిర్వహించాలని, రియల్? టైమ్? డేటా మార్పిడి, వార్ రూమ్ యాక్టివేషన్, కాట్ కంప్లైంట్?? వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రామ్మోహన్? తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా అసౌకర్యం కలిగితే స్పష్టమైన జవాబుదారీతనంతో వ్యవహరించాలని చెప్పారు.

ఇండిగో సంక్షోభం- రూ. 1,000 కోట్ల నష్టం!

ఇదిలా ఉండగా ఇండిగో సంక్షోభం వల్ల దిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు రూ. 1,000 కోట్ల నష్టం వాటిల్లిందని 'ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని తెలిపింది. గత 10 రోజుల్లో దిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25% తగ్గిందని వివరించింది. దిల్లీ విమానాశ్రయం నుంచి నిత్యం 1.5 లక్షల ప్యాసింజర్లు ప్రయాణిస్తుంటారని, అందులో సుమారు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని పేర్కొంది. మరోవైపు ఇండిగో విమానాల రద్దు సంక్షోభానికి సంబంధించి డీజీసీఏ ఇప్పటికే చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఇండిగో స్లాట్లలో కోత విధించింది. నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లపై సస్పెన్షన్? వేటు? పడింది.

'విమానాల రద్దు ఎంతో బాధను కలిగించింది'

అంతకుముందు ఇండిగో సర్వీసుల అంతరాయంపై సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. ఇండిగో సంక్షోభం వల్ల చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ పరిశీలిస్తామని ఓ వీడియో ప్రకటనలో తెలిపారు. విమానాల రద్దు వల్ల వేలాది మంది ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లోనే చిక్కుకుపోయారని, ఇది తనకు ఎంతో బాధను కలిగించిందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీని కోసం మేనేజ్‌మెంట్‌తో కలిసి పనిచేసేందుకు, సమస్య మూలాలను గుర్తించేందుకు బయటి నుంచి సాంకేతిక నిపుణులను చేర్చుకోవాలని బోర్డు నిర్ణయించిందని మెహతా చెప్పారు.

జన గణనకు రూ.11,718 కోట్లు కేటాయించిన కేంద్రం

మొదటి పేజి తరువాయి

కేంద్రం వెల్లడించింది. 2027 మార్చి 1ని రిఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. భారతదేశంలో 150 ఏళ్లకు పైగా జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. అందుకు సంబంధించిన రికార్డులు అన్నీ మన వద్ద ఉన్నాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దానికి కొనసాగింపుగా 2027 జనగణన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా చూసుకుంటే ఈ జనగణన భారత్?లో 16వది అవుతుంది. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత అయితే 8వది అవుతుంది. ఈ జనగణనలో దేశంలోని మొత్తం జనాభా, గృహాలు, సౌకర్యాలు, విద్య, ఆర్థిక కార్యకలాపాలు, వలసలు లాంటి అనేక అంశాల డేటాను సేకరించనున్నారు. వార్డు, గ్రామం, పట్టణం స్థాయిల్లో ఈ జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. 1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ఆధారంగా ఈ సెన్సెస్?-2027 జరగనుంది.

2 దశల్లో జనగణన

2025 జూన్? 16న విడుదల చేసిన గెజిట్ ప్రకారం, ఈ జనగణన మొత్తం 2 దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశ 2026 ఏప్రిల్?- సెప్టెంబర్? మధ్య జరుగుతుంది. ఆయా రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సౌలభ్యాన్ని అనుసరించి 30 రోజుల వ్యవధిలో ఇది నిర్వహించబడుతుంది. ఈ దశలో హౌస్ లిస్టింగ్?, హౌస్ సెన్సెస్? నిర్వహిస్తారు. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది. ఈ దశలో జనాభా గణన చేస్తారు. అయితే లద్దాఖ్?, జమ్మూకశ్మీర్?, హిమాచల్?ప్రదేశ్?, ఉత్తరాఖండ్? లాంటి మంచు ప్రాంతాల్లో, అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి 2026 సెప్టెంబర్?లో జనాభా లెక్కల సేకరణ చేస్తారు.

డిజిటల్? జనగణన

భారత్?లో మొదటిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో జన గణన చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్? తెలిపారు. మొబైల్ అప్లికేషన్స్? (ఆండ్రాయిడ్?, ఐఓఎస్?) ద్వారా డేటాను సేకరించి, దానిని మేనేజ్?మెంట్? అండ్ మానిటరింగ్ సిస్టమ్? పోర్టల్? ద్వారా రియల్ టైమ్?లో పర్యవేక్షించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు స్వయంగా ఎన్యూమరేషన్ చేసుకోవడం కోసం, హౌస్?లిస్టింగ్ కోసం ప్రత్యేక టూల్స్? (హౌస్?లిస్టింగ్ బ్లాక్? క్రియేటర్? వెబ్? మ్యాప్? టూల్?)ను కూడా ప్రవేశపెడుతున్నట్లు ఆయన చెప్పారు.

కుల గణన కూడా అందులోనే!

ఈ జనాభా లెక్కల సేకరణలో భాగంగానే కుల గణన కూడా చేయాలని గతంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్? కమిటీ నిర్ణయించింది. అందువల్ల ఈసారి కులాల డేటాను కూడా ఎలక్ట్రానిక్? పద్ధతిలో సేకరించనున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇలా కుల గణన చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. భారత్?లో జనగణన అనేది చాలా పెద్ద విషయం. అందుకే దీనిలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఆఫీసర్లు, సూపర్?వైజర్లు, మాస్టర్? ట్రైనర్లు సహా లక్షల మంది ఫీల్డ్? ఫంక్షనరీలు పాల్గొంటారని ఓ అంచనా. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే ఎక్కువ మంది ఉంటారు. వీరు తమ దైనందిన విద్యా బోధన కార్యకలాపాలు నిర్వహిస్తూనే, అదనంగా ఈ జనగణన కూడా చేయాల్సి ఉంటుంది. అయితే ఈ అదనపు పనికి వారికి గౌరవ వేతనం లభిస్తుంది. దేశంలో మొదటిసారిగా డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నారు కాబట్టి, ఈ డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ, డేటా నిర్వహణ కోసం పెద్ద సంఖ్యలో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నారు. కనుక వారికి తాత్కాలిక ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం- లేకుంటే ప్రమాదంలో కోట్లాది మంది

మొదటి పేజి తరువాయి

– ప్రతిపక్షం కలిసి చర్చించి ఒక వ్యవస్థాత్మక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన లోక్‌సభలో పేర్కొన్నారు.

వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో!

రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన దేశంలోని చాలా పెద్ద నగరాలు ప్రాణాంతక గాలిముసుగులో జీవిస్తున్నాయి. కోట్లాది పిల్లలకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. వారి భవిష్యత్తు నాశనం అవుతోంది. వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఇది రాజకీయాల అంశం కాదు. అధికారపక్షం- ప్రతిపక్షం అందరూ ఏకాభిప్రాయం కాగలిగే విషయం ఇది" అని అన్నారు.

పద్ధతిగల ప్రణాళికను తీసుకురావాలి!

దేశంలో పెరుగుతున్న కాలుష్యంపై చర్చ నిర్వహించి, ప్రతి మెట్రో నగరానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రధాని ముందుకు రావాలని రాహుల్ సూచించారు. "ఇదొక పెద్ద సమస్య. అందరూ కలిసి పనిచేసి, తగిన చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో సవివర చర్చ నిర్వహించాలి. ఒకరినొకరు విమర్శించుకునే చర్చలు కాకుండా, దేశానికి ఉపయోగపడే చర్చ జరగాలి. వచ్చే ఐదేళ్లలో అయినా, పది సంవత్సరాల్లో అయినా, కాలుష్యాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోయినా కనీసం సమస్య తగ్గించే దిశగా ప్రభుత్వం ఒక పద్ధతిగల ప్రణాళికను తీసుకురావాలి" అని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని పిలుపు

దిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం%-ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

చర్చకు సిద్ధమేనన్న కిరణ్ రిజిజు

రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు ప్రతిస్పందించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ప్రభుత్వం చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. "ప్రాధాన్యం గల అన్ని అంశాలపై చర్చించేందుకు మేం మొదటి రోజు నుంచే సిద్ధం. సభ్యులందరి సూచనలను వినడానికి, వాటిని తీసుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. నియమాలు, నిబంధనల ప్రకారం ఈ చర్చను ఎలా తీసుకెళ్లాలన్నదాన్ని పరిశీలిస్తాం" అని రిజిజు చెప్పారు.

రాహుల్?కు ప్రియాంక మద్దతు

వాయుకాలుష్యంపై పార్లమెంట్?లో విస్తృత చర్చ జరగాలని రాహుల్ గాంధీ చేసిన సూచనకు కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ మద్దతు ఇచ్చారు. "రాహుల్ పిలుపును నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నేనేకాదు అందరూ దీనికి అంగీకరిస్తారని భావిస్తున్నాను. మనమందరం దీనిపై చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వం కూడా చెప్పింది. ఏటా వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. మనం పార్లమెంట్?లో అన్ని ఇతర అంశాలను చర్చిస్తుంటాం. కనుక ఈ వాయు కాలుష్యం గురించి కూడా చర్చించాలి. ప్రభుత్వం మంచి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ముందుకు తీసుకెళ్తే అది చాలా బాగుంటుంది."

– ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ఎంపీ

దిగజారిన గాలి నాణ్యత

దిల్లీ-ఎన్సీఆర్‌తోపాటు పలు నగరాల్లో వాయు నాణ్యత సూచిక 300 దాటిపోవడంతో వెరీ పూర్ కేటగిరీలోకి చేరింది. పాఠశాలలు మూసివేత, బహిరంగ కార్యకలాపాల తగ్గింపు, ఆరోగ్య సమస్యల పెరుగుదల వంటి అంశాలు ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి దిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర సమస్యగా మారి ఏటా శీతాకాలంలో సంక్షోభ స్థాయికి చేరుతోంది. పరిశ్రమల

సంపాదకీయం

ఇంటా బయటా ఉత్తమ పౌరులు

నేను అనేక సంవత్సరాలుగా రాస్తున్న ఈ కాలమ్‌లో నా కుటుంబం గురించి ఎప్పుడూ ప్రస్తావించలేదు. ఇప్పుడు అందుకు ఒక మినహాయింపునిస్తున్నాను. మా అమ్మగారు గతవారం మరణించారు. మా నాన్నగారు చనిపోయిన పన్నెండు సంవత్సరాలకు ఆమె శాశ్వతంగా కన్నుమూశారు. ఇరువురూ విస్తృతంగా ప్రసిద్ధులు కారు. అయితే ఆదర్శప్రాయులు అయిన తల్లిదండ్రులు. ఆ ఆదర్శప్రాయతలో గుర్తుచేసుకోవల్సిన కొన్ని ఇతర విషయాలు ఉన్నాయి. మొహమాటంలేని స్వోత్కర్షలకు పోకుండా, వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేలు తలపెట్టడం ద్వారా తమ దేశభక్తిని వ్యక్తం చేసిన తరానికి చెందిన విద్యావంతులు నా జననీజనకులు. ఇక్కడ వారి గురించి నేను రాస్తున్న ఉదాత్త విషయాలను పాఠకులు తమకు సంబంధ బాంధవ్యాలు ఉన్న వ్యక్తుల తల్లిదండ్రులు, పినతండ్రులు, మేనమామలు, మేనత్తలు, ఉపాధ్యాయులు, డాక్టర్లు%-% జీవిత విశేషాలలోను గుర్తించగలరు. మా నాన్న సుబ్రమణియం రామదాస్ గుహ 1924లో ఊటీలో జన్మించారు. ఇరవైమూడు సంవత్సరాల తరువాత ఆయన తన కన్న ఊరును సందర్శించినప్పుడు అక్కడ పరిచయమైన విశాలాక్షి నారాయణమూర్తి అనే ఒక యువతితో ప్రేమలో పడ్డారు. రామదాస్ గుహ ఆ కాలంలో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో పిహెచ్.డి తుదిదశలో ఉన్నారు. ప్రముఖ భౌతికశాస్త్రవేత్త జి.ఎన్.రామచంద్రన్ ఆయన సహచర పరిశోధక విద్యార్థులలో ఒకరు. ఆయన కోరుకుంటే బ్రిటిష్, యూరోపియన్ లేదా అమెరికా విశ్వవిద్యాలయాలలో ఎక్కడైనా పోస్ట్ డాక్టోరల్ స్కాలర్‌షిప్ తప్పక లభించి ఉండేది. అయితే ఆయన హృదయం అంతా ఊటీలో మోసులెత్తిన ప్రేమతో నిండిపోయి ఉంది. ఆ భావోద్వేగం ఆయనను ప్రతిష్ఠాత్మక విదేశీ విశ్వవిద్యాలయంలో పరిశోధనకు కాకుండా డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎఫ్ఆర్ఐ)లో కొలువుకు నడిపించింది. విశాలాక్షి తండ్రి ఆ సంస్థలో ఉద్యోగి. మా నాన్న 1948లో ఎఫ్ఆర్ఐలో చేరారు. మూడు సంవత్సరాల అనంతరం మా అమ్మను వివాహం చేసుకున్నారు. మా నాన్న ప్రభుత్వోద్యోగుల కుటుంబానికి చెందినవారు. ఆయన సోదరుడు ఒకరు భారత వాయుసేనలో ఉన్నారు. ఒక సోదరి ఆర్మీ నర్సింగ్ సర్వీస్‌లో ఉన్నారు. ఒక బాబాయి ఆయన మాదిరిగానే శాస్త్రవేత్త. అలాగే బావమరిది కూడా. ప్రజా హితానికి తోడ్పడే పరిశోధనలకు అంకితమైనవారు. మా నాన్నగారు భారత ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన మాటల్లో గౌరవభావం ప్రతిధ్వనిస్తూ ఉండేది. చిత్తశుద్ధి ఉన్న గౌరవమది. ప్రభుత్వ ఆస్తులను ఎటువంటి పరిస్థితులలోను వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోకూడదనేది ఆయన సునిశ్చిత విశ్వాసం. ఆయన తన ఉద్యోగ జీవితమంతా ఈ విశ్వాసానికి కట్టుబడి ఉన్నారు. ఎఫ్ఆర్ఐ కల్పించిన కారు సదుపాయాన్ని ఆయన వాడుకోలేదు. ప్రతి రోజూ సైకిల్‌పైనే ప్రయోగశాలకు వెళ్లి, తిరిగి సైకిల్ మీదే ఇంటికి తిరిగివచ్చేవారు. ప్రభుత్వోద్యోగ విధులను నిబద్ధతతో నిజాయితీగా నిర్వర్తించే మా నాన్న, సామాజిక సంకుచితత్వాలను నిరసించేవారు. ఆ కాలంలో ఇతర ప్రభుత్వ పరిశోధనా సంస్థలలో వలే ఎఫ్ఆర్ఐలో కూడా శాస్త్రవేత్తల విభాగంలో బ్రాహ్మణుల ప్రాబల్యముండేది. వారి కుమారులు తమ వంశావళి గురించి ఘనంగా చాటుకునేవారు. తాము, తమ తండ్రులు ఏటా తమ యజ్ఞోపవీతాలను ఎలా మార్చుకునేది సగర్వంగా చెబుతుండేవారు. మా నాన్నగారు జంధ్యం ధరించేవారు కాదు. నన్నూ ఆ ఆచారాన్ని పాటించేందుకు ప్రోత్సహించలేదు. కులపరమైన హెచ్చుతగ్గులను ఆయన ఏవగించుకునేవారు. కుటుంబ నేపథ్యమే ఆయనలో ఆ తిరస్కార వైఖరిని సృష్టించింది. ఆయన తండ్రి సోదరుడు ఆర్.గోపాలస్వామి అయ్యర్ (1878%-%1943) సాంఘిక సంస్కర్త. మైసూరు సంస్థానంలో అంటరానితనం అనాచార బాధితులకు ఆ దౌష్ట్యం నుంచి విముక్తి కలిగించేందుకు ఆయన చాలా పాటుపడ్డారు. మా అమ్మగారు మరింత సదాచార బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చారు. ఆమె కళాశాల విద్యాభ్యాసం మద్రాసు, ఢిల్లీ నగరాల్లో జరిగింది. డెహ్రాడూన్‌లో సమస్త కుల మతాల వారికి ప్రవేశార్హత ఉన్న ఒక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా వృత్తి జీవితాన్ని ఆరంభించారు. తోటి వ్యక్తి విలువను ఆదాయం, సామాజిక హోదా ప్రాతిపదికన అంచనా వేసేందుకు ఆమె పూర్తి విముఖత చూపేవారు. ఈ కాలమిస్ట్ వలే కాకుండా నా తల్లిదండ్రులు తమ లౌకికవాద విశ్వాసాలను ఎన్నడూ బహిరంగంగా చాటేవారు కాదు. అవి వారి ప్రవర్తనలో సువ్యక్తమవుతుండేవి. డెహ్రాడూన్‌లో వారు అత్యంత సన్నిహితంగా ఉన్న మూడు కుటుంబాలు సిక్కు, కాయస్థ, తమిళ్ క్రైస్తవులవి. సంపన్న బ్రాహ్మణ కుటుంబాలు వంట మనిషిని నియమించుకునేవారు. తాము తీసుకునే ఆహారం శుచిగా, శుద్ధంగా ఉండాలనే భావనతో తమ శాఖకు చెందిన పురుషుడిని మాత్రమే వంటవాడుగా ఏర్పాటు చేసుకునేవారు. వంట మనిషిని పెట్టుకునే తాహతు ఉన్న నా తల్లిదండ్రులు, నాకు తెలిసిన తరువాత నియమించుకున్న వంటవాళ్లు ఇరువురూ బ్రాహ్మణేతరులే. ఆ ఇరువురూ గఢ్వాల్ హిమాలయ ప్రాంతాలకు చెందినవారు. తదనంతర కాలంలో కుల పట్టింపులను మరింతగా అధిగమించి ఒక ముస్లిమ్‌ను తమ వంటవాడుగా నా తల్లిదండ్రులు నియమించుకున్నారు. మా నాన్నగారి పర్యవేక్షణలో పిహెచ్.డి తీసుకున్నవారిలో మొదటి వ్యక్తి వి.ఎన్.ముఖర్జీ. ఆగ్రా విశ్వవిద్యాలయం ముఖర్జీకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేసేందుకు అంగీకరించిందని తెలియగానే ఆయనను మరుసటి ఉదయం ఇంటికి రమ్మని మా నాన్న ఆహ్వానించారు. ముఖర్జీ మా ఇంటికి వచ్చి కాలింగ్ బెల్ నొక్కగానే నా సోదరి వాణి, నేనూ (అప్పటికి మా వయసు వరుసగా పన్నెండు, పది సంవత్సరాలు) తలుపులు తెరిచి మా నాన్నగారు

విద్వేష భాషపై పంజా!

దేశంలోనే తొలిసారి విద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. కోస్తా కర్ణాటకలో మొన్న ఏప్రిల్‌లో మతపరమైన హత్య చోటు చేసుకున్నాక జరిగిన పరిణామాల పరంపర తర్వాత ఇలాంటి చట్టం తెస్తామని ప్రభుత్వం చెబుతూ వచ్చింది. మన రాజ్యాంగం భావప్రకటనా స్వేచ్ఛను ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూనే దానికి సహేతుకమైన పరిమితులు విధించింది. సమాజంలో విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు, ఇతర రకాల చర్యల్ని అరికట్టడానికి గతంలో ఐపీసీలో, ఇప్పుడు బీఎన్ఎస్‌లో నిబంధనలున్నాయి. కానీ దురదృష్టమేమంటే అవి అసమ్మతిని అణచడానికి పనికొచ్చినట్టు విద్వేష ప్రసంగాలను అదుపు చేయటానికి తోడ్పడటం లేదు. కనుక ప్రత్యేక చట్టం తీసుకు రావటం హర్షించదగ్గదే. 'విద్వేషం ప్రతి ఒక్కరినీ ప్రమాదంలోకి నెడుతుంది. అందుకే దానిపై పోరాడటం అందరి బాధ్యతా కావాలి' అన్నారు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెరస్. నిజానికి విద్వేషపూరిత ప్రసంగాలు మనుషుల ఉసురు తీస్తాయని, మత, కుల ఘర్షణలకు కారణ మవుతాయని పదిపదిహేనేళ్ల క్రితం ఎవరూ ఊహించి ఉండరు. సామాజిక మాధ్యమాల విస్తృతి పెరిగాక ఇలాంటి ప్రసంగాలూ, సందేశాలూ సమాజ మనుగడకు పెను సవాలుగా మారాయి. ఎక్కడో కాదు... కర్ణాటకలోనే విద్వేషపూరిత ప్రసంగాలు, సందే శాల ప్రభావంతో దుండగులు 2015లో ప్రముఖ రచయిత, హేతువాది, కన్నడ యూని వర్సిటీ మాజీ వైస్‌చాన్సలర్ ఎంఎం కల్బుర్గిని, 2017లో ప్రముఖ సంపాదకురాలు, రచయిత్రి గౌరీ లంకేష్‌ను పొట్టనబెట్టుకున్నారు. భావప్రకటనాస్వేచ్ఛ ముసుగులో ఇష్టానుసారం మాట్లాడటం, తమకు నచ్చని అభిప్రాయాలున్న వారిపై ఉసిగొల్పేలా ప్రసంగాలు చేయటం ఉన్మాదం. కర్ణాటక విద్వేష వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లో ప్రచారంలో ఉండే విద్వేషపూరిత అంశాలను తొలగించమని ఆదేశించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే ప్రజా ప్రయోజనార్థం విద్యాసంబంధ, కళాత్మక, సాహిత్య, శాస్త్రీయ దృష్టితో చేసే ప్రసంగాలకూ, ఇతరేతర సందేశాలకూ ఇది మినహాయింపును ఇచ్చింది. బాధితులకు నష్టపరి హారం ఇచ్చేందుకు కూడా ఇందులో ఏర్పాటుంది. అయితే ఇలాంటి బిల్లుల రూపకల్పనలో అస్పష్టతకు తావుండటం వల్ల పోలీసులకు అపరిమిత అధికారాలు దక్కుతాయి. అవి దుర్వినియోగమయ్యే ప్రమాదం కూడా ఎక్కువే. గతంలో టాడా చట్టం, ఇప్పుడు యూఏపీఏ విషయంలో ఈ ఆరోపణ లున్నాయి. హిందూ మతసంస్థల అణచివేతకే ఈ చట్టం తీసుకు రాబోతున్నారని బీజేపీ విమర్శిస్తుండగా, పౌర సమాజ కార్యకర్తలు సైతం బిల్లులోని అంశాల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా మానసికంగా గాయ పరచటం అనే భావనకు చోటున్నందు వల్ల దుర్వినియోగానికి అవకాశాలెక్కువ. వాస్తవంగా ఫలానా ప్రసం సమాజంలో ఘర్షణలకు కారణమని ధ్రువపడటం, దాని కారణంగా హత్య జరిగిందని నిర్ధారణ కావటం వంటి సందర్భాల్లో చట్టం తోడ్పడాలి. కానీ విస్తృత భావ్యం చెప్పగలిగే వాటిని చేర్చటంవల్ల చట్టం ఉద్దేశమే దెబ్బతింటుంది. విద్వేషపూరిత ప్రసంగాల విషయంలో ఇప్పటికే సుప్రీం కోర్టు మార్గదర్శకాలున్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకున్నట్టు కనబడదు. దుర్వినియోగానికి తావు లేని రీతిలో చట్టం ఉన్నప్పుడే నిజమైన నేరగాళ్లకు శిక్షపడుతుంది. ఆ దిశగా ఆలోచించటం అవసరం.

సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం!



ప్రజలను రాజకీయంగా వశం చేసుకోవడం కోసం, ఆర్థిక దోపిడీ కొనసాగించడం కోసం, ప్రజల భాషా సంస్కృతుల మీద, అస్తిత్వం మీద, ఆత్మగౌరవం మీద వలసవాదులు దాడి చేస్తూనే ఉంటారు. తద్వారా ప్రజలను ఆత్మన్యూనతా భావనలోకి నెట్టివేస్తారు. ఆ తర్వాత రాజకీయ ఆధిపత్యం, సాంస్కృతిక అణచివేత, ఆర్థిక దోపిడీ, అన్ని రంగాల్లో వివక్షలు కొనసాగిస్తారు. ఇది చరిత్ర నిరూపించిన సత్యం. ఎందుకంటే ఒక వ్యక్తి అస్తిత్వం కానీ, ఆత్మగౌరవం కానీ, ఆ వ్యక్తి నివసించే ప్రాంతం మీద, అతడు మాట్లాడే భాష మీద, ఆ వ్యక్తి ఆచరించే సంస్కృతీ సాంప్రదాయాల మీద ఆధారపడి ఉంటాయి కాబట్టి. నాటి ఆంగ్లేయులు భారతదేశ సంస్కృతిని అవమానించినట్టే, నిన్నటి సీమాంధ్ర పాలకులు తెలంగాణ సంస్కృతిని కించపరిచారు. తెలంగాణ ఉద్యమానికి ప్రబలమైన సాంస్కృతిక కోణం ఉన్నది. తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవం కనుమరుగు చేసేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలన కొనసాగింది. తెలంగాణ భాషను అడుగడుగునా అవమానపరిచారు. తెలంగాణ సాంస్కృతిక సందర్భాలను ఉద్దేశపూర్వకంగా విస్మరించారు. తెలంగాణ సాహిత్యాన్ని అనాదరణకు గురిచేశారు. తెలంగాణ మహనీయులు, సాహితీవేత్తలు, ప్రముఖులను విస్మరణకు గురిచేశారు. తెలంగాణ చరిత్రను అవహేళన చేశారు. నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు 'అయ్యా బాంచెన్ కాల్మొక్తా' అని బతికారని ప్రజల సామాజిక జీవనాన్ని అపహాస్యం చేశారు. తెలంగాణ ప్రతిభా సామర్థ్యాలను అణచివేతకు గురిచేశారు. ఈ విధంగా పలు కోణాల్లో జరిగిన సాంస్కృతిక దాడి తెలంగాణ ప్రజల హృదయాలను రగిలించింది. గుండెలను దహించివేసింది. మానవజాతి చరిత్రలో జరిగిన పోరాటాలన్నింటికీ రెండే కారణాలు. ఒకటి అస్తిత్వ ఆకాంక్ష అయితే రెండవది, ఆత్మగౌరవ ఆకాంక్ష. అస్తిత్వ ఆకాంక్ష భారత స్వాతంత్ర్యోద్యమానికి దారితీస్తే, ఆత్మగౌరవ ఆకాంక్ష తెలంగాణ ఉద్యమానికి నాంది అయింది. సీత శోకం లంకా దహనానికి దారి తీసినట్టు, ద్రౌపది వస్త్రాపహరణమే కురుక్షేత్ర యుద్ధానికి నాంది అయినట్టు, తెలంగాణ ప్రజల యాస, భాషా, సంస్కృతుల అవమాన ఫలితమే తెలంగాణ ఉద్యమానికి కారణమైంది. ప్రజల ఆవేదన మాటలై, పాటలై, కవితలై, కథలై, వ్యాసాలై, నినాదాలై, నిరసనలై, ప్రతిఘటనయై, విగ్రహ విధ్వంసమై ఎగిసిపడింది. సంస్కృతి అంటే ప్రజల జీవనసారం. కట్టూ బొట్టూ, మాటా పాటా, పండుగలు, జాతరలు, ఆచారాలు, సాంప్రదాయాలు, ఆహారపుటలవాట్లు, చరిత్ర, సాహిత్యం, అలంకరణ అన్నీ సాంస్కృతిక వ్యక్తీకరణలే! తెలంగాణది సుసంపన్నమైన సంస్కృతి. కృష్ణా గోదావరీ పావన నదీజలాలతో పునీతమైన ఈ గడ్డ మీద అతిప్రాచీన కాలం నుంచి సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం, శిల్పం.. ఇలా అన్ని కళలూ అమోఘంగా వికసించాయి. భారతదేశంలో అతి సువిశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించిన కాకతీయులు తెలంగాణ కేంద్రంగానే పరిపాలన గావించారు. రామప్ప గుడిలోని రమణీయ శిల్పాలు నాటి తెలంగాణ కళా ప్రాభవానికి ప్రతీకలు. దక్కన్ పీఠభూమి అయిన తెలంగాణ, భౌగోళిక, చారిత్రక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో మహోన్నత సంస్కృతినీ రూపుదిద్దుకున్నది. తొలి తెలుగు రాజులు శాతవాహనులు, సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించిన కాకతీయులు, చాళుక్యులు, మత సామరస్యాన్ని పెంపొందించి పరిపాలించిన కుతుబ్‌షాహీలు, హైదరాబాద్‌ను ఆధునిక నగరంగా తీర్చిదిద్దిన అసఫ్‌జాహీలు తెలంగాణ కేంద్రంగా పరిపాలన గావించారు. స్వరాష్ట్రం కోసం, స్వాభిమానం కోసం, పోరాడి విజయం సాధించి, స్వపరిపాలనను స్థాపించుకున్న నేటి సందర్భంలో తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి బలమైన చర్యలు చేపట్టడం, ప్రతి ఒక్కరికీ అస్తిత్వ ఆత్మగౌరవ స్పృహ కలిగించడం ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం. లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రాజకీయ వలసవాదం నుంచి విముక్తి పొందినప్పటికీ, సాంస్కృతిక వలసవాదం మరో రూపంలో ప్రజల మస్తిష్కంలోకి వారికి తెలియకుండానే పాదరసంలా ప్రసరించే ప్రమాదం పొంచి ఉన్నది. ప్రజాకవి కాళోజీ చెప్పినట్టు ప్రజలు ఆర్థికంగా దెబ్బతిన్నా కోలుకోవచ్చు, అధికారం కోల్పోయినా తిరిగి సాధించుకోవచ్చు. రాజాశ్రయాన్ని తిరస్కరించి భాగవతాన్ని రామాంకితం చేసిన బమ్మెర పోతన, జాను తెనుగులో కవిత్వం రచించిన పాల్కుర్కి సోమన, తొలి ద్విపద కావ్యం రచించిన గోన బుద్ధారెడ్డి, తొలి యక్షగానం రచించిన కందుకూరి రుద్రకవి, 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని గర్జించిన దాశరథి, ప్రజల గొడవను తన గొడవగా కవిత్వం చెప్పిన కాళోజీ, తెలంగాణ సాహిత్య వైభవానికి చెరగని గురుతులు. 'జల్ జంగల్ జమీన్' నినాదంతో అడవి మీద హక్కుల కోసం ఆదివాసీల పక్షాన పోరాడిన కుమ్రం భీమ్, ఆదివాసీలలో ఆత్మగౌరవ చైతన్యం సాధించిన సమ్మక్క-సారక్కలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించిన రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, చాకలి ఐలమ్మలు ఈ నేల సాహసానికి, పోరాటానికి నిలువెత్తు నిదర్శనాలు. భారత ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన పీవీ నరసింహారావు తెలంగాణ రాజకీయ పటిమను చాటిచెప్పిన ఆధునిక చాణక్యుడు. తెలంగాణ ఉద్యమానికి తాత్విక భూమికను రూపొందించిన ప్రొఫెసర్ జయశంకర్ సదా అభినందనీయులు. తొలి తెలుగు రాజులు శాతవాహనుల రాజధాని కోటిలింగాల, బౌద్ధం విరాజిల్లిన ధూళికట్ట, నాగార్జున కొండలు, కాకతీయుల వేయి స్తంభాల గుడి, కుతుబ్ షాహీలు నిర్మించిన చార్మినార్, గోల్కొండలు తెలంగాణ మహోన్నత చరిత్రకు ఆనవాళ్లు. దేశ ప్రధాని అయిన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు జన్మదినాన్ని కూడా జరుపని దౌర్భాగ్యం ఆంధ్ర వలసవాద పరిపాలనలో కొనసాగింది. కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ జయంతిని ఘనంగా నిర్వహించింది. అంతేకాకుండా హైదరాబాద్‌లోని వెటర్నరీ యూనివర్సిటీకి 'పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ'గా నామకరణం చేసి గౌరవించింది. మహాకవి దాశరథిని ఆస్థాన కవి పదవి నుంచి తప్పించి, నాటి ఆంధ్ర పాలకులు దారుణంగా అవమానించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తన కవిత్వంతో ప్రజలను ఉత్తేజపరిచిన దాశరథి జైలు గోడల మీద 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని రాసిన సాహసికుడు. అటువంటి మహాకవి ఔన్నత్యం ప్రపంచానికి చాటేవిధంగా ఆయన జయంతిని కేసీఆర్ ప్రభుత్వం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించింది. దాశరథి పేరిట ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి లక్ష వెయ్యి నూట పదహార్లు దాశరథి పేరిట అవార్డులు ప్రదానం చేసింది. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినంగా ప్రకటించి, ఏటా అధికారికంగా ఉత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో కాళోజీ సాహిత్య అవార్డును ఏర్పాటుచేసి ఏటా ఒక సాహితీవేత్తకు బహూకరించారు. హన్మకొండలో కాళోజీ పేర కళాక్షేత్రం నిర్మించారు. వరంగల్‌లో ఉన్న తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి 'కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్'గా నామకరణం చేశారు. తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీకి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీగా పేరు మార్చారు. తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీకి 'ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ'గా నామకరణం చేశారు. తెలంగాణకు తలమానికం బతుకమ్మ పండుగ. ఈ పండుగ సందర్భంగా పేర్చే బతుకమ్మను దేవతగా భావించడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకత. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు ఈ పండుగను కనీసం గుర్తించడానికి కూడా నిరాకరించాయి. ఇటువంటి బతుకమ్మను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించి, ట్యాంక్‌బండ్‌పై ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. బోనాల పండుగ తెలంగాణకే ప్రత్యేకమైనది. గోల్కొండ రాజుల కాలం నుంచి బోనాల పండుగకు విశేష ప్రాధాన్యం ఉన్నది. అందుకే కేసీఆర్ ప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి ఉత్సవాలు నిర్వహించింది. రాష్ట్ర పక్షిగా పాలపిట్ట, రాష్ట్ర పువ్వుగా తంగేడు, రాష్ట్ర వృక్షంగా జమ్మిచెట్టు, రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర నదిగా కృష్ణా గోదావరీ, రాష్ట్ర పండుగా మామిడి, రాష్ట్ర క్రీడగా కబడ్డీ, రాష్ట్ర చేపగా కొరమీను మొదలైన వాటిని తెలంగాణ రాష్ట్ర అస్తిత్వ చిహ్నాలుగా ప్రకటించారు. అన్ని విషయాల్లో కేసీఆర్ అస్తిత్వ స్పృహతో పరిపాలన గావించారు. స్వరాష్ట్రం కోసం, స్వాభిమానం కోసం, పోరాడి విజయం సాధించి, స్వపరిపాలనను స్థాపించుకున్న నేటి సందర్భంలో తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి బలమైన చర్యలు చేపట్టడం, ప్రతి ఒక్కరికీ అస్తిత్వ ఆత్మగౌరవ స్పృహ కలిగించడం ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం. లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రాజకీయ వలసవాదం నుంచి విముక్తి పొందినప్పటికీ, సాంస్కృతిక వలసవాదం మరో రూపంలో ప్రజల మస్తిష్కంలోకి వారికి తెలియకుండానే పాదరసంలా ప్రసరించే ప్రమాదం పొంచి ఉన్నది. ప్రజాకవి కాళోజీ చెప్పినట్టు ప్రజలు ఆర్థికంగా దెబ్బతిన్నా కోలుకోవచ్చు, అధికారం కోల్పోయినా తిరిగి సాధించుకోవచ్చు. కానీ, అస్తి త్వం కోల్పోతే, సాంస్కృతికంగా తన మూలాలను తానే మరిచిపోతే ఆ జాతి మనుగడ సాగించలేదు. ఒక జాతికి ప్రాణం సంస్కృతి, సాహి త్యం, కళలు. సంస్కృతికి ప్రాణం సామాజిక జీవనం. ఆత్మగౌరవం లేని జాతికి అభివృద్ధి లేదు. ఆత్మగౌరవానికి అభివృద్ధి ప్రత్యామ్నాయం కాదు. అందుకే, తెలంగాణ ఉద్యమం కేవలం నీళ్లు, నిధులు, నియామకాలు ఎజెండాతో ఆర్థికపరమైన ఉద్యమంగా కాకుండా, అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటంగా రూపుదాల్చింది. తెలంగాణ ప్రజల అస్తిత్వ ఆత్మగౌరవ పరిరక్షణకు, వికాసమయ జీవితానికి మరో సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం చేపట్టవలసిన అవసరం ఆసన్నమైంది. అదే తెలంగాణ ప్రాంత ఉనికికి, ప్రజల అస్తిత్వ ఆత్మగౌరవ మనుగడకు శ్రీరామరక్ష అవుతుంది.

నోటుకు ఓటు.. ప్రజాస్వామ్యానికి చేటు!

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ అపారమైనది. ఇది పౌరుడి చేతిలోని ఆయుధం, ప్రభుత్వాల భవిష్యత్తును మలిచే శక్తి. అయితే ఓటు హక్కు పవిత్రతను అపవిత్రం చేస్తూ 'నోటుకు ఓటు' సంస్కృతి పట్టణాల నుంచి గ్రామాలకు చేరుకుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈ సంస్కృతి మొదలై ప్రతి ఓటుకు వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు బేరాలు జరగడం ఓటరును అంగడి సరుకుగా మార్చింది. పైసలు ఉన్నోడు పద వులకు పోటీ పడుతున్నాడు. నిజాయితీ పరుడు నిరుత్సాహ పడుతున్నాడు. ఈ ప్రమాద ఘంటికలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా మారుతున్నాయి.

డబ్బు ఆధిపత్యం.. ప్రజాస్వామ్యానికి ముప్పు

ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలు కావాలి. కానీ ఇవాళ అవి డబ్బు పండుగలుగా మారాయి. ఎన్నికల కమిషన్ ఖర్చుల పరిమితులు కాగితాలకే పరిమితం. డబ్బు సంచులు, మద్యం , హామీల ప్యాకేజీలు రాజకీయాల్లో ప్రధాన పాత్రధారులయ్యాయి. పెట్టుబడిగా డబ్బు వేసి ఎన్నికలు గెలిచిన నాయకులు, తిరిగి అధికారంలో వ్యయం వసూలు చేసే ధోరణిలో రాజకీయాలను వ్యాపారంలా మార్చేస్తున్నారు.. ఈ కలుషిత వ్యవస్థ ఫలితమే. చెరువుల అదృశ్యం, పర్యావరణం నాశనం, రహదారుల శిథిలం, అవినీతి అతి వేగం.

నిర్లక్ష్యం.. ప్రజాస్వామ్యానికి శత్రువు

ఓటు పౌరుడి వజ్రాయుధం. ప్రభుత్వాల ఏర్పాటు, ప్రజాప్రతినిధుల భవిష్యత్తు, పాలనా దిశ అన్నీ ఓటరుల చేతుల్లోనే ఉన్నాయి. అయినా 'నా ఒక్క ఓటుతో ఏమి మారదు' అనే నిర్లక్ష్యం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. చరిత్ర చెబుతోంది ఏమిటంటే.. ఒక్క ఓటు అనేక సందర్భాల్లో ఫలి తాలను తలకిందులు చేసింది. అందుకే ఓటు హక్కు కేవలం హక్కు కాదు, పౌరుడి బాధ్యత కూడా. ఓటు అమ్ముకోవడం అంటే.. భవిష్యత్తును అమ్ముకోవడం. ఓటు అమ్ముకున్నా తాత్కాలికంగా డబ్బు దొరుకుతుందేమో కానీ ఐదేళ్ల పాటు ప్రశ్నించే హక్కు కోల్పోతాడు. డబ్బు తీసుకున్న ఓటరు అవి నీతిని ప్రశ్నించలేడు. అభివృద్ధిని డిమాండ్ చేయలేడు. అన్యాయాన్ని ఎదిరించలేడు. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. ఓటు అమ్ముకున్న చోట నాయకుడు ప్రజాసేవ కాదు.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పెట్టుకుంటాడు.

అభ్యర్థి ఏపాటి వాడో చూడాలి!

కాళోజీ చెప్పిన అక్షరసత్యం. 'అభ్యర్థి ఏ పార్టీ వాడో కాదు... ఏ పాటి వాడో చూడాలి'. నిజాయితీ, నేరరాహిత్యం, సేవాభావం ఇవే ప్రజాప్రతినిధి లంకెబెట్టే గుణాలు.. డబ్బు ఖర్చు చేసి కొనుగోలు చేసే నాయకుడు ఈ విలువలకు దగ్గర కూడా రాడు. పనులు వాయిదా పడొచ్చు.. ఓటు కాదు. ఎన్నికల రోజు సెలవు రోజు కాదు. అధికారాన్ని ఎవరికి అప్పగించాలో నిర్ణయించే పవిత్ర దినం. పోలింగ్ బూత్‌లో ఆధార్ లేకపోతే పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్.. ఏ గుర్తింపు కార్డైనా సరి పోతుంది. ఓటు వేయకుండా బతకడానికి కారణం ఏదీ సరిపోదు. ఓటరు వరుసలో నిలబడటానికి బద్ధకం చేస్తే.. ప్రజాస్వామ్యం వరుస తప్పుతుంది. ఓటు ప్రజాస్వామ్యానికి శ్వాస. దేశ భవిష్యత్తుకు దిక్సూచీ. ఓటు ప్రతి పౌరుని బలం.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే

ఓటు అమ్ముకోకూడదు. ఓటు వృథా చేయకూడదు. భయ పడకుండా, నిస్వార్థంగా వేయాలి. నోటుకు కాదు.. దేశ భవిష్యత్తుకు ఓటేయండి. పార్టీకి కాదు.. వ్యక్తిత్వాన్ని చూసి ఓటేయండి. ప్రజాస్వామ్య రక్షణ ఓటర్ల చేతుల్లోనే ఉంది. ఓటర్ మహాశ యులారా ఆలోచించి అడిగేయండి. ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం సూచిస్తున్న వారిని పాతర పెట్టండి. నీతి నిజాయితీ ,నిబద్ధత ప్రజల మనిషికి పట్టం కట్టండి. ఓటు అనే వజ్రాయుధాన్ని పదును పెట్టండి... పల్లె సీమలను పరిరక్షించండి.

కొలనూరులో బీజేపీ ప్రచారం ఉత్సాహం...

'కత్తెర' గుర్తుకు ఓటేయాలని నేతల విజ్ఞప్తి...

ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 12 :** కొలనూరు గ్రామ సర్పంచ్ పదవికి బీజేపీ తరఫున పోటీ చేస్తున్న కారెంగుల శ్రీనివాస్‌కు మద్దతుగా గ్రామంలో శుక్రవారం ప్రచారం వేడెక్కింది. ఓదెల మండలంలో బీజేపీ శ్రేణులు ఏకతాటిపైకి వచ్చి ప్ర??? కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. సోమవారపు లావణ్యతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను అభ్యర్థి విజయం కోసం కోరారు. గ్రామ అభివృద్ధికి శ్రమించే నాయకుడిగా, పారదర్శక పాలనకు నిదర్శనంగా, గ్రామ శానిటేషన్, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి అవసరమైన రంగాలలో శ్రద్ధగా పనిచేయగల అభ్యర్థి కారెంగుల శ్రీనివాస్ అని నేతలు ప్రచార సభల్లో పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి నిధులు సమీకరించడం, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సక్రమ అమలు, ప్రతి కుటుంబం వరకు ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా కృషి చేయగల నిబద్ధత శ్రీనివాస్‌లో ఉందని నేతలు ప్రజల ముందు వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండే నాయకత్వం అవసరమని, అది బీజేపీ అభ్యర్థి ద్వారా మాత్రమే సాధ్యమని వారు అన్నారు.ప్రజల ఆశలను నిజం చేసే సర్పంచ్‌గా శ్రీనివాస్‌ను ఎన్నిక చేయాలని, అభివృద్ధి కోసం ఓటు హక్కును వినియోగించాలని నాయకులు గ్రామస్తులను అభ్యర్థించారు. ముఖ్యంగా బీజేపీ గుర్తు 'కత్తెర' గుర్తుకే ఓటు వేసి అభ్యర్థిని ఘన విజయం సాధించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, మహిళా సంఘాలు, యువజన సమూహాలు వద్ద కూడా ప్రచారం కొనసాగి ఎన్నికల వాతావరణాన్ని మరింత కదిలించింది. ప్రాచుర్యం, ప్రజల స్పందన చూస్తే బీజేపీ అభ్యర్థికి మంచి మద్దతు లభిస్తున్నట్లు పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

ఉరివేసుకొని వ్యక్తి మృతి

కుటుంబ కలహాలే కారణమా?

గూడెం గ్రామం శివారులో విషాద సంఘటన...

రాజన్న సిరిసిల్ల,**ఆకాంక్ష డిసెంబర్ 12 :** ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామం శివారులో చోటు చేసుకున్న ఆత్మహత్య ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గోపాలపల్లి మూలానికి చెందిన, ప్రస్తుతం గూడెం గ్రామంలో నివాసముంటున్న బోదాసు దేవరాజు (37) ఉరివేసుకొని మృతిచెందాడు. కుటుంబ సమస్యలే ఈ ఘటనకు కారణమై ఉంటాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామస్తులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. గత ఒక సంవత్సరం నుండి దేవరాజు భార్య మౌనిక తన పుట్టింటికి వెళ్లి తిరిగి కాపురానికి రావడం లేదని, దీంతో దేవరాజు మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నాడని తెలిపింది మృతుని కుటుంబం. భార్య తన వద్దకు తిరిగి రాకపోవడం వల్ల తీవ్ర మనస్తాపానికి గురైన దేవరాజు ఇటీవలి రోజులుగా తీవ్రమైన నిరాశలో ఉండేవాడని అతని తండ్రి బోదాసు నర్సయ్య పేర్కొన్నారు.బుధవారం రాత్రి తన ఇంటి నుండి బయటకు వెళ్లిన దేవరాజు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆనవాళ్లు లభించలేదు.అయితే గ్రామ శివారులోని ఒక చెట్టుకు ఉరివేసుకొని పొదల్లో వేలాడుతున్న మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ముస్తాబాద్ ఎస్సై గణేష్, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని రామగుండం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం కు పంపించారు. మృతుని తండ్రి బోదాసు నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్నామని, ఆత్మహత్యకు దారితీసిన కారణాలపై దర్యాప్తు జరుగుతోందని ఎస్సై గణేష్ తెలిపారు.దేవరాజుకు భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. తండ్రి మరణం వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు విలపిస్తూ హృదయ విదారకంగా మారింది. గ్రామంలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది.

బిజెపికి గ్రామీణ ప్రజలు

ఇచ్చిన ఆశీర్వాదానికి ధన్యవాదాలు...

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు..

హైదరాబాద్. **ఆకాంక్ష డిసెంబర్ 12 :** పంచాయతీ ఎన్నికల ఫేజ్-1 ఫలితాల్లో భారతీయ జనతా పార్టీకి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి హృదయపూర్వక ధన్యవాదాలు. బిజెపి మంచి విజయం సాధించడం గ్రామాల్లో పార్టీ క్రమేణా బలోపేతం అవుతోందని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు- కొత్త రోడ్లు, వీధి దీపాలు, స్మశాన వాటికలు, రైతు వేదికలు, పేదల కోసం ఉచిత బియ్యం, పక్కా ఇండ్లు, మరుగుదొడ్లు, ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు, మహిళ సంఘాలకు రుణాలు, యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉపాధి హామీ నిధులు,తాగునీరు, ఆరోగ్య భద్రత, పిఎం కిసాన్ వంటి పథకాలు - గ్రామీణ జీవనాన్ని గణనీయంగా మార్చుతున్నాయి. ఈ అభివృద్ధి పట్ల ఉన్న ప్రజల నమ్మకమే బిజెపికి వచ్చిన ఈ విజయానికి కారణం.ఇంకా మిగిలిన స్థానిక సంస్థల ఫేజ్-2, ఫేజ్ 3 ఎన్నికల్లో బిజెపి మరింత బలంగా పోటీ చేస్తుంది. బిజెపి కార్యకర్తలందరికీ విజ్ఞప్తి- ప్రజల్లోకి వెళ్లండి, గ్రామాల్లో కేంద్రం చేస్తున్న అభివృద్ధిని వివరించండి, బిజెపిని మరింత బలపరచండి. గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ భవిష్యత్తు కోసం మిగిలిన రెండు దశల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేసారు.

పోస్టినా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

100 మంది పెదలకు బ్లాంకెట్స్ పంపిణీ...

హైదరాబాద్**ఆకాంక్ష డిసెంబర్ 12 :** పోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్డు జ్యోతి ఆధ్వర్యంలో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్, మరియు హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ సహాకారంతో సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని ఉప్పరపల్లి అత్తాపూర్ ఏరియాలో 100 మంది పెదలకు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రం లో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి.జగదీష్ కుమార్, జి మధుకర్ గౌడ్, ఎం. ఆనంద మురళి, సిహెచ్ .కళ, రూపా దేవి, షరీఫ్ ఉన్నిసా , లావణ్య , ప్రేమలత, ఉషారాణి, శేషు, లతా, జోస్పిన్, సావిత్రి, కవిత,శశి కుమారి, రాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం రవాణాపై కఠిన నిఘా...

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక...

డీఎస్పీ నాగేంద్రచారి

రాజన్నసిరిసిల్ల,**ఆకాంక్ష డిసెంబర్ 12 :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలు, కొనుగోళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక దాడులు, తనిఖీలు చేపట్టి భారీగా అక్రమ మద్యం సీజ్ చేస్తున్నట్లు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు. ఎన్నికల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో మద్యం హోల్‌సేల్ స్థాయిలో కొనుగోలు విక్రయాలకు పాల్పడుతున్న కొన్ని గుంపులను గుర్తించి వారికి వ్యతిరేకంగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 90 కేసుల్లో 1337 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎన్నికల సమయంలో మద్యం ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలను అణిచివేయడానికి పోలీసులు ఏ౦దో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని ఆయన వివరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున ప్రతి ఒక్కరూ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, స్వేచ్ఛగా సాగేందుకు పోలీసు శాఖ తమ పరిధిలోని ప్రతి ప్రాంతంపై నిఘా మరింత పెంచిందని తెలిపారు. అక్రమ రవాణా, నిల్వ, విక్రయం, పెద్ద మొత్తంలో కొనుగోలు వంటి ఏ రూపంలోనైనా మద్యం దుర్వినియోగం జరిపితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ఎన్నికల్లో నిబంధనలు, నియమావళి ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలనే బాధ్యత ఉందని డీఎస్పీ నాగేంద్రచారి మళ్లీ గుర్తుచేశారు. ఎన్నికలు ముగిసే వరకు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

జవహర్ నవోదయ పరీక్షా కేంద్రాల వద్ద 163 అమలు...

ఎస్పీ శ్రీనివాస రావు

మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 12 :** జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ పరీక్ష-%2026ను శాంతియుతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా పోలీసు విభాగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రేపు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 %దీమీూ% (144 సెక్షన్ విధానం) అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రకటించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో రేపు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 500 మీటర్ల పరిధిలో ప్రత్యేక నిబంధనలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగాలంటే ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయగలగాలన్నదే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద రద్దీని నివారించేందుకు తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలు సిద్ధార్థ్ మోడల్ హై స్కూల సెంటర్లు), ప్రభుత్వ బాలికల హై స్కూల్, గీత హై స్కూల్ (మెదక్), జడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ (నర్సాపూర్), మంజీరా విద్యాలయం (రామాయంపేట్)అన్నిచోట్లా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు. ప్రతి కేంద్రంలో పోలీసు సిబ్బందిని అదనంగా మోహరించడంతో పాటు, అవసరమైన పహారా వాహనాలు, మొబైల్ పార్టీలు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.అమల్లో ఉండే నిబంధనలపై ఎస్పీ స్పష్టతనిస్తూ పరీక్షా కేంద్ర పరిసర ప్రాంతమైన 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా నిలబడటాన్ని పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ దుకాణాలు, పెద్ద సంఖ్యలో జన సంచారం ఉండే పాయింట్లు తాత్కాలికంగా మూసివేయాల్సి ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద రద్దీ, శబ్దాలు, విద్యార్థుల దృష్టి చెదరగొట్టే చర్యలు పూర్తిగా నిషేధమని తెలిపారు.ప్రతి కేంద్రానికి ఒక అధికారి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించినట్లు ఎస్పీ వెల్లడించారు. పరీక్షా దినాన పోలీసులు తమ విధుల్లో ఏ మాత్రం అలసత్వం చూపకుండా విద్యార్థుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. అదనంగా ట్రాఫిక్ సిబ్బందిని కూడా మోహరించడంతో, పరీక్షా కేంద్రాల సమీపంలో వాహనాల రద్దీ ఉండకుండా చర్యలు చేపట్టామని వెల్లడించారు. జిల్లాలో పరీక్షలు పూర్తిగా ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశాం. తల్లిదండ్రులు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలి. విద్యార్థులు భయపడకుండా పరీక్షలకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించాలని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే తమ పరీక్షా కేంద్రాల వివరాలు సరిచూసుకుని, సమయానికి అక్కడికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. తల్లిదండ్రులు కేంద్రాల కౌంటరింగ్ ప్రాంతాలకు మాత్రమే రావాలని, పరీక్షా సమయం మొత్తం అక్కడే వేచి ఉండకుండా వెళ్లిపోవాలని సూచించారు. మెదక్ జిల్లాలో మొదటి సారిగా ఈ స్థాయిలో కఠిన చర్యలు చేపట్టడం పరీక్షా నిర్వహణను మరింత క్రమబద్ధం చేసేందుకు ఉపయుక్తం కానుందని ఎస్పీ పేర్కొన్నారు. గతంలో పరీక్షల సమయంలో కొందరు వ్యక్తులు విద్యార్థులను అయోమయానికి గురిచేసేందుకు ప్రయత్నించిన సందర్భాలు ఉన్నందున ఈసారి మరింత జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.సమాజం మొత్తం భవిష్యత్తు ఆధారపడే విద్యార్థులు రేపు పరీక్షలు రాయనున్నందున, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఎస్పీ మరోసారి స్పష్టం చేశారు. ప్రజలందరూ పోలీసులు విధిస్తున్న నిబంధనలను పాటించి, పరీక్షల విజయవంతం కోసం సహకరించాలని కోరారు.

ఘనంగా మంథని కోర్టులో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే కార్యక్రమం...

మంథనిరూరల్,**ఆకాంక్ష డిసెంబర్ 12 :** యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా మంథని కోర్టు ప్రాంగణంలో శుక్రవారం జరిగిన అవగాహన కార్యక్రమం వైద్య సేవల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి. భవాని హాజరై మాట్లాడుతూ వైద్య సేవల పట్ల ప్రజలు పూర్తి అవగాహనతో ఉండటం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్య పథకాలు ప్రజల ఆరోగ్య రక్షణకు కవచంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజలు ప్రభుత్వ వైద్య పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో సందేహాలు లేకుండా ముందుకు రావాలని సూచించారు. గ్రామీణ%-%క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న వైద్య సిబ్బంది, పారలీగల్ వాలంటీర్లు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత ఉందన్నారు. సేవల విషయంలో ఎక్కడైనా లోపాలుంటే వెంటనే మండల న్యాయ సేవా సంస్థను సంప్రదించవచ్చని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు ఆరోగ్య పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నిర్మూలనకు సమయానుసారంగా తీసుకునే టీకాలు, ముందస్తు జాగ్రత్త చర్యలు ఎంతో కీలకమని అన్నారు. వైద్య రంగంలో అవగాహన లేకపోతే చిన్న చిన్న రుగ్మతలు కూడా పెద్ద సమస్యలుగా మారే అవకాశముందని సూచించారు. వ్యాధుల్లోనూ, వైద్య సేవల్లోనూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నా ఉపయోగించక పోవడం వల్ల సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రాలు ప్రజల కోసం ఉన్నాయని, వాటిని వినియోగించుకోవడంలో ఎటువంటి సంకోచం అవసరం లేదని ఆమె వివరించారు. పీహెచ్‌సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. మహిళలు, యువతుల ఆరోగ్యం కోసం ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా స్త్రీల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేకంగా చికిత్స, అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆరోగ్య సమస్యలు ఇంకా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలు ఉపయోగకరంగా మారుతున్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఏ. సుధారాణి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి,న్యాయవాదులు ఏజీపీ బి. ఆంజనేయులు, డి. విజయ్ కుమార్, కటకం శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, కె. వ్యాస్, అలాగే వైద్య సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది...

రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా...

బిజే ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డితో పాటు పలువురు బిజెపి శ్రేణులను అరెస్టు...

హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 12 :** సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి %*% ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటని ప్రశ్నించారు. మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలని డిమాండ్ చేసారు.. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారు రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్విహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలన్నారు. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది. కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైండ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే. బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధ

ఈశ్వరాచారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం..

ఈశ్వరచారి కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్ ను అందజేసిన మహేష్ కుమార్ గౌడ్..

హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 12 :** ఈశ్వరాచారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆత్మహత్యలు చేసుకోవద్దు.. బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం.. మహేష్ కుమార్ గౌడ్..స్పష్టం చేసారు.ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరచారి కుటుంబానికి ప్రకటించిన ప్రభుత్వం 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్ ను బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం.. బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ తో కలిసి అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి, బిసి సంఘం నాయకులు గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈశ్వరచారి ఆత్మహత్య అత్యంత దురదృష్టకరమని, ఏ ఒక్కరు ఆత్మహత్య చేసుకోవద్దని, ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు. బిసి రిజర్వేషన్లు కోసం కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. ఎవ్వరు అధర్యపడొద్దని, బిసి రిజర్వేషన్లు సాదించుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట లో ని ఈశ్వరచారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్ ను అందజేశారు. దీనితోపాటు కుటుంబం లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని చెప్పారు.. బిసి సమాజం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆయన కోరారు..

ముస్త్యాలలో ప్రజా విశ్వాసానికి చిరస్మరణీయం..మహేష్ విజయం...

ఎన్నికల తీర్పుతో మరోసారి అభివృద్ధి పట్ల ప్రజల నమ్మకం వ్యక్తీకరణ...

రామగిరి.**ఆకాంక్ష డిసెంబర్ 12 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో స్పష్టమైన సందేశం ఇచ్చారు. గతంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానం, విశ్వాసం పొందిన సుంకరి మహేందర్ (మహేష్) మళ్లీ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఇద్దరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీ ఇస్తూ, 73 ఓట్ల విశేష మెజారిటీతో గెలుపొంది ముస్త్యాలలో రాజకీయ చర్చలకు కొత్త ఊపిరి నింపారు.ముస్త్యాల గ్రామ ప్రజలు గతంలో మహేందర్‌ను గెలిపించిన తరువాత ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామంలో శాశ్వత ముద్ర వేసాయి. గ్రామ పంచాయతీ భవన అభివృద్ధి, రోడ్డు మరమ్మత్తులు, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధుల దీపాల ఏర్పాటు, రైతుల కోసం చేపట్టిన చిన్నపాటి సాగు నీటి పనులు%ౌ%ఇవన్నీ గ్రామ ప్రజలకు ఆయనపై మళ్లీ నమ్మకం కలిగించే అంశాలయ్యాయి.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు విన్నవించుకుని వెంటనే స్పందించే నాయకుడిగా మహేందర్ పేరు తెచ్చుకున్నట్లు గ్రామంలోని పెద్దలు తెలిపారు. అదే విశ్వాసం ఓటు

పెట్టే సమయంలో ప్రజలను ఆయనవైపు మళ్లించినట్లు రాజకీయ వర్గాలు చెప్పుకుంటున్నాయి.ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలవడంతో గ్రామంలో పోటీ హోరాహోరీగా మారింది. అధికార పార్టీ ప్రభావం,ప్రచారం, వర్గ పోరాటం ప్రజలు చివరికి అభివృద్ధి, నమ్మకం మార్గాన్నే ఎంచుకున్నారు.సుంకరి మహేందర్ 73 ఓట్ల స్పష్టమైన మెజారిటీతో ఈ ఇద్దరిపై గెలవడం ఇప్పుడు గ్రామంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. కఠినమైన పోటీ ఉన్నప్పటికీ అభివృద్ధిని ప్రమాణంగా తీసుకుని ప్రజలు తమ నిర్ణయం చెప్పారనడంలో ఎటువంటి సందేహం లేదు.

గెలుపు ప్రజలది పని నా బాధ్యత" : మహేందర్

ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే మహేందర్ గ్రామస్తులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇది నా విజయం కాదు మా ముస్త్యాల ప్రజల విజయం. భవిష్యత్తులో మరింత కృషి చేస్తాను. గ్రామం అభివృద్ధి ఒక నిరంతర ప్రయాణం, ఆ దారిలో ఎప్పటికప్పుడు ముందుకు తీసుకెళ్తాను" అని ప్రకటించారు. ఫలితాలు ప్రకటించగానే ముస్త్యాల గ్రామం పండుగ వాతావరణంలో మునిగి పోయింది. మహిళలు హర్షధ్వానాలు చేస్తూ, యువకులు బాణసంచా పేల్చుతూ, పెద్దలు తలపాగా కట్టించి మహేందర్‌కు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రధాన వీధులన్నీ అతని అనుచరులతో కిటకిటలాడాయి. ఈసారి జరిగిన ఎన్నికలు ముస్త్యాల్లో కేవలం రాజకీయ పోటీ కాదు ప్రజలు ఎవరిని విశ్వసిస్తున్నారు, ఎవరు నిజంగా గ్రామానికి సేవ చేస్తారనే విషయాన్ని స్పష్టంగా సూచించే తీర్పు.సుంకరి మహేందర్ విజయం ప్రజల నమ్మకానికి నిదర్శనం.అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న నాయకత్వానికి ఇది మరో ముద్ర అని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు

ఇండిగో సంక్షోభం.. నలుగురు అధికారులపై డీజీసీఏ వేటు

న్యూడిల్లీ. **ఆకాంక్ష డిసెంబర్ 12 :** దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో లో సంక్షోభం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ సంక్షోభంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగానే నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్లపై వేటు వేసింది. అయితే, వీరి తొలగింపు వెనుక ఎలాంటి కారణాన్ని డీజీసీఏ పేర్కొనలేదు. డీజీసీఏ ఆగ్రహానికి గురైన ఆ నలుగురు విమానయాన భద్రత, కార్యాచరణను పర్యవేక్షిస్తుంటారు. విధుల్లో నిర్లక్ష్యం కారణంగానే వీరిని తొలగించినట్లు తెలుస్తోంది.కాగా, గత పది రోజులకు పైగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇండిగోలో సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ప్రతి రోజూ వందలాది విమానాలు రద్దు, ఆలస్యమయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు ప్రభావితమయ్యారు. ఈ సంక్షోభం నేపథ్యంలో రంగంలోకి దిగిన డీజీసీఏ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సంక్షోభానికి పర్యవేక్షణలో లోపాలే కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసింది.

అర్జీ-3 ఏరియా ఓసీఎం-1 గనిలో 56వ రక్షణ పక్షోత్సవాల్లో రక్షణ కమిటీ తనిఖీలు...

గోదావరిఖని. **ఆకాంక్ష డిసెంబర్ 12 :** సింగరేణి సంస్థలో 56వ రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఆర్‌జీ-3 ఏరియాలోని ఓసీఎం-1 గనిని శుక్రవారం రక్షణ కమిటీ బృందం తనిఖీ చేసింది. జీఎం (ఆండి) ని.హెచ్. వెంకట రమణ నేతృత్వంలో కమిటీ సభ్యులు గనిలో రక్షణ ప్రమాణాలు, భద్రతా చర్యలను పరిశీలించారు. అనంతరం గని పై జరిగిన సమీక్షా సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ సుధాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఓసీఎం-1 గని సింగరేణిలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిన గనిగా నిలుస్తోంది. గత రెండు సంవత్సరాలుగా ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం, పలు ఉత్తమ అవార్డులు గెలుచుకోవడయ అని ప్రశంసించారు.ఓసీఎం-1 గనిని సింగరేణిలో ఉన్న అన్ని గనులకు 'తల్లి గని'గా అందరూ భావిస్తారు. కార్మికులు, అధికారులు ఎదురైన ప్రతీ అడ్డంకిని అధిగమిస్తూ గనిని దేశంలోని ఉత్తమ గనుల జాబితాలో నిలబెట్టారు. ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ రక్షణతో పనిని మరింత బలోపేతం చేయాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్, రాధాకృష్ణ, రాజు, జెగదీశ్, రామస్వామి, చంద్రపాల్‌ల బృందం ప్రదర్శించిన "మన రక్షణమన బాధ్యత" నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ నాటికకు రక్షణ కమిటీ కన్వీనర్ వెంకటరమణ అభినందనలు తెలిపారు.ఇక కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి. ఫాటింగ్, మేనేజర్ పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్‌తో పాటు కార్మిక సంఘాల నాయకులు ఎం.ఏర్.సి. రెడ్డి, డి. తిరుపతిరావు, జి. తిరుపతి, కొల శ్రీనివాస్, సాయి స్వరూప్ తదితర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

హైదరాబాద్ లో గణనీయంగా పడిపోయిన సాధారణ ఉష్ణోగ్రతలు..

మొయినాబాద్ శివార్లలో 5.4ళీ సెంటీ గ్రేడ్ ,శెరిలింగంపల్లి , ఇబ్రహీంపట్నంలో 6.3ళీ సెంటీ గ్రేడ్ నమోదు...

హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 12 :** భాగ్యనగరంలో చలి వణికిస్తోంది, ఎముకలు కొరికేలా చలి తీవ్రత మారింది. హైదరాబాద్ లో సాధారణ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. తెల్లవారు జామున బయటక రావాలంటే భయం వేస్తోంది. నీళ్లను ముట్టుకుంటే చాలు కరిచేస్తున్నాయి. జనం చలితో వణికిపోతున్నారు. శుక్రవారం ఉదయం జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతాలలో 12 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ శివారులో శెరిలింగం పల్లి 6.3ళీ సెంటీ గ్రేడ్, మొయినాబాద్ వంటి శివార్లలో 5.4ళీ సెంటీ గ్రేడ్ ఇబ్రహీంపట్నంలో 6.3ళీ సెంటీ గ్రేడ్ నమోదయ్యాయి. సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు చలి గాలులు, పొగమంచుతో రహదారులు కమ్ముకుంటున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. పొగ మంచు, శీతల గాలుల కారణంగా రాత్రి పూట చలి ఎక్కువగా ఉంటుందని, రానున్న మూడు రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రాత్రి కంటే ఉదయం 4 గంటల ప్రాంతంలో చలి ఎక్కువగా నమోదవుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తుందని, వాతావరణ శాఖ వెల్లడించింది

మొబైల్ ఎక్స్‌రే యూనిట్‌తో టీబీ నిర్మూలనకు జిల్లా అధికారుల శంకుస్థాపన..

నాగర్ కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 12 :**ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ కార్యక్రమం భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలనను వేగవంతం చేసేందుకు ఆధునిక మొబైల్ ఎక్స్‌రే యూనిట్‌ను జిల్లా అధికారులు ప్రారంభించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ను తక్షణ వినియోగానికి అనువుగా టెక్నికల్ ఇంజనీర్ సచిన్ పరాషర్ సాంకేతికంగా అప్‌గ్రేడ్ చేశారు. జిల్లా క్షయవ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ రఫిక్, డబ్ల్యూహెచ్ఒ కన్సల్టెంట్ డాక్టర్ (శ్రీ ఘన, టెక్నికల్ ఇంజనీర్ సచిన్ పరాషర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 22 లక్షల విలువచేసే మొబైల్ ఎక్స్‌రే మిషన్ ద్వారా గ్రామాల్లో నిర్వహించే టీబీ గుర్తింపు శిబిరాల్లో అనుమానితులందరికీ వెంటనే ఎక్స్‌రే పరీక్షలు చేసే వీలుంటుందని అధికారులు తెలిపారు.టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని బలోపేతం చేసేందుకు ఈ పరికరం కీలకమని డాక్టర్ రఫిక్ తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు వెంటనే మందులు అందించడంతో ఇతరులకు వ్యాధి సోకే అవకాశాలు తగ్గుతాయని చెప్పారు. 2025 నాటికి దేశాన్ని టిబి రహితం చేయాలన్న లక్ష్యంతో ప్రజలంతా ఈ కార్యక్రమానికి తోడ్పడాలని డాక్టర్ శ్రీ ఘన పిలుపునిచ్చారు.పరికర వినియోగంపై విధివిధానాలు, ఆపరేషన్ పద్ధతులపై రేడియో గ్రాఫర్లు, టీబీ సిబ్బందికి సచిన్ పరాషర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ఆరిఫ్, శరత్ బాబు, ముక్తార్, రాజ్ కుమార్, గౌరీ కుమార్, సత్యారెడ్డి, రామచంద్ర జీ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కూరగాయల మార్కెట్‌పై అవగాహన సదస్సు..

గోదావరిఖని **ఆకాంక్ష డిసెంబర్ 12 :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యా సంస్థల్లో శుక్రవారం కూరగాయల మార్కెట్ అవగాహన సదస్సును రంగురంగుల వాతావరణంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైన కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ (శ్రీమతి శ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక మార్కెట్‌లో ప్రిప్రైమరీ చిన్నారులు అమ్మకందారుల వేషధారణలో, వివిధ కూరగాయలను సరసమైన ధరలకు విక్రయిస్తూ చిన్నారులలో వ్యాపార అవగాహన, సామాజిక నేర్పే కార్యక్రమాన్ని పురస్కరించుకొని తల్లిదండ్రులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన డైరెక్టర్ శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు చిన్నారుల్లో ధైర్యం, సంభాషణ నైపుణ్యం, సామాజిక పరిజ్ఞానం పెంపొందించడానికి దోహదపడతాయి. చిన్న వయస్సులోనే ప్రాక్టికల్ లెర్నింగ్ అందించడం మా కృష్ణవేణి విద్యాసంస్థల ప్రత్యేకత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరితంగా, పండుగ వాతావరణంలో సాగింది.

రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు కఠిన చర్యలు...

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...

రోడ్డు భద్రత కమిటీ సమావేశం...

రాజన్నసిరిసిల్ల.**ఆకాంక్ష డిసెంబర్ 12 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జరిగిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అదుపు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్న ప్రాంతాలపై వివరణ కోరిన ఇంచార్జి కలెక్టర్, బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే, పోలీసులు, ట్రాన్స్పోర్ట్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రమాదాల మూల కారణాలను నివేదించాలని ఆదేశించారు. ప్రమాదాలకు కారణమవుతున్న నిర్దిష్ట యూటర్న్ పాయింట్లను మూసివేయాలని, హైవేలపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను అదుపు చేసేందుకు స్పీడ్ గన్స్‌ను కొనుగోలు చేసి ఉపయోగించాలని సూచించారు. రహదారుల పక్కనే ఉన్న పాత బావులను పూడ్చివేయడం, రోడ్డు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో ప్రత్యేక రేడియం సైన్ బోర్డులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఆర్టీఏ నాన్ ఆఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డిపిఓ షరీఫుద్దీన్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, పోలీస్-ఎక్సైజ్ అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం...

ఎన్నికల శాంతి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

గోదావరిఖని .**ఆకాంక్ష డిసెంబర్ 12 :** గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ తో కలిసి ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన చేయవలసిన పనులు చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా మర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించక పోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకుగాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అంతర్గా ఏస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

శీర్షిక రేపటి భావి భారత పౌరులు



అమావాస్యలో పుట్టారో కానీ అడుగు అడుగున అవమానలే పలకా బలపం పట్టే మావిట్టి సేతులకు అడుగు అడుగున కష్టాలే కొందరికి కన్నవారు వుండి కొందరికి ఎవరూ లేక పనికి బానిస అయి మసివారిన మోములో మోదమంటే ఎరగనివారు బడికి వెళ్లాల్సిన వయస్సులో భుజాన సంచి వేసుకుని కాగితాలు ఏరుకుంటున్నారు తల్లిదండ్రులతో హోటల్లో సంతోషంగా విందు ఆరగించు వయస్సులో కప్పు సాసర్లు కడుగుతున్నారు చీవాట్లు చీదరింపులు దెబ్బలు వారికి ఇచ్చే సత్కారములు తిని పడేసిన ఎంగిలి మెతుకులు వారి విందు బోజనాలు ఈ పాపం కన్నవారిది ఈ శాపం మన అందరిది రాయిని చులకన చేస్తే తట్టు తాకి కింద పడుతాము రాయిని సరిఅయిన మార్గంలో పెడితే గొప్ప శిల్పంగా మారుతుంది బాలకార్మికులను చులకన చేస్తే గ్యాంగ్లీడర్ అవుతారు బాలకార్మికులను అక్కునచేర్చుకుంటే దేశానికే దిక్సూచి అవుతారు బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం బంగరు భవితకు బాటలు వేద్దాం బాలలకు మంచిరోజులు రావాలని కోరుకుంటూ రచన మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణా రాష్ట్రం

ఎల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి 65 ఓట్లతో పుట్టి శేఖర్ గెలుపు...

మెదక్. **ఆకాంక్ష డిసెంబర్ 12 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామంలో మొత్తం 10 వార్డులలో ఏడు కాంగ్రెస్ ఘన విజయం సాధించారు. మిగతా మూడు వార్డులలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. పుట్టి శేఖర్ 65 ఓట్లతో గెలుపొందాడు. సర్పంచ్ అభ్యర్థిగా పుట్టి శేఖర్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తమకు ఓటేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలైన ఏడుపాయల మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నేరెళ్ల బాలరాజ్, గాలి మల్లేశం, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో తప్పిన పెనుప్రమాదం....

వేములవాడ నంది కమాన్ వద్ద ఓ కారు బీభత్సం...

వేములవాడ, **డిసెంబర్ 12(ఆకాంక్ష)** : వేములవాడ ప్రసిద్ధ నంది కమాన్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర పరిణామాలకు దారి తీసే అవకాశం ఉన్నప్పటికీ, అదృష్టవశాత్తూ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పింది. శివపార్వతుల కాలనీ సమీపంలో బీభత్సంగా దూసుకు వచ్చిన కారు అదుపుతప్పి ముందుగా ఒక ఆటోను ఢీకొట్టింది. తరువాత వేగం తగ్గకపోవడంతో ప్రహరీ గోడను బలంగా ఢీకొట్టి సమీపంలోని ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది.ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు ఈ ఘటనలో గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారి పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలు క్షణాల్లో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.సాక్షుల కథనం ప్రకారం, కారు అధిక వేగంతో వస్తుండగా అట్టడుగున ఉన్న మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది. కారు ఢీ కొట్టిన ఆటో గాల్లో ఎగిరి పక్కకు కొట్టుకుపోయింది. కారు మాత్రం ఎదురుగా ఉన్న ఇంటి ప్రహరీ గోడను దాటి నేరుగా లోపలికి ప్రవేశించింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం ఒక వరమైంది. ఇంటికి పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కారు డ్రైవర్‌పై నిర్లక్ష్య రవాణా కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కారు స్వాధీనం చేసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, డ్రైవర్ మత్తులో ఉన్నాడా వంటి కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు.వేములవాడ వంటి ఆధ్యాత్మిక కేంద్రంలో పర్యాటకుల రాకపోకలు ఎక్కువగా ఉండటం, ఆ ప్రాంతంలో ట్రాఫిక్ బాగా ఉండటం వల్ల అధికారులు ఇప్పటికే వేగ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేసినప్పటికీ, పలువురు వాహనదారులు వేగ పరిమితులను పాటించకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనతో ప్రాంతం అంతా ఒక్కసారిగా కలవరపడింది.ప్రమాదం జరిగిన ప్రాంతంలో పోలీసులు ఇంకా భద్రతా ఏర్పాట్ల బలోపేతం చేశారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు

పల్లెపూరు రెండో విడత ప్రచారం ముగింపు...

నాగర్‌కర్నూల్,**డిసెంబర్ 12(ఆకాంక్ష)** : రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం అధికారికంగా ముగిసింది. వారం రోజులుగా మండలంలోని ప్రతి గ్రామంలో సందడి సృష్టించిన ప్రచార యాత్రలు, ర్యాలీలు, డప్పుల ధ్వనులు, ఎన్నికల పాటలు శుక్రవారం వరకు మాత్రమే సాగాయి. పెద్ద ముద్దునూరు గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి భారీ ర్యాలీ నిర్వహించిన దృశ్యం స్థానిక ప్రజలను ఆకర్షించింది.నాగర్‌కర్నూల్ మండల పరిధిలో మొత్తం 18 గ్రామ పంచాయతీలు, 131 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలవగ 178 వార్డులకు గాను 453 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు పోటీ పడుతున్నారు. గత ఒక వారం రోజులుగా ప్రచార వేడి మండల వ్యాప్తంగా అలుముకుంది. ప్రతి అభ్యర్థి తమ గూటికి ఓటర్లను మళ్లించుకునేందుకు నానావిధాలుగా ప్రయత్నాలు చేశారు.శ్రీపురం, తూడుకుర్తి, వనపర్తి, మంతటి, గన్యాగుల, పెద్ద ముద్దునూరు వంటి గ్రామాలలో ప్రచారం అత్యంత ఉత్సాహంగా సాగింది. కొందరు అభ్యర్థులు ర్యాలీలను నిర్వహించగా, మరికొందరు డప్పులు, తెలంగాణ పాటలతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. పోటర్లను తమవైపు తిప్పుకునే చివరి ప్రయత్నంగా ప్రతి గ్రామంలో ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగింది. రాబోయే రెండు రోజులు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు అత్యంత కీలకంగా మారనున్నాయి. ప్రచారం ముగిసినా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతర్గతంగా సమావేశాలు, వ్యూహాలు, గడపగడపకూ శ్రద్ధ చూపించడం వంటి కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు.ఎన్నికల సందడి శాంతించినప్పటికీ గ్రామాల్లో మాత్రం చర్చలు, విశ్లేషణలు, ఎవరు గెలుస్తారన్న ఊహాగానాలు ఉధృతంగా కొనసాగుతున్నాయి.

గన్యాగుల గ్రామంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ హెూరాహెూరి ప్రచారం...

నాగర్‌కర్నూల్, **డిసెంబర్ 12(ఆకాంక్ష)** : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గన్యాగుల గ్రామం ఎన్నికల వేడి చురుగ్గా మారింది. సర్పంచ్ పదవికి పోటీ పడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎద్దుల గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి కొండూరు కృష్ణయ్య గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో ఉత్సాహభరిత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇద్దరు అభ్యర్థుల మధ్య జరుగుతున్న హెూరాహెూరి ప్రచారం గ్రామాన్ని రాజకీయ రణరంగంగా మార్చింది.గ్రామ ప్రజలను వరుసగా కలుస్తూ, తమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంలో ఇద్దరు అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రాథమిక సదుపాయాల పురోగతే తమ లక్ష్యమని పేర్కొంటూ స్థానికుల మద్దతు కోరుతున్నారు. గ్రామంలో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ విస్తరణ, పరిశుభ్రత మెరుగుదల వంటి అంశాలను ప్రధానంగా ఆశ్వసిస్తున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ గృహాలు అందిస్తామనే హామీలతో ఎన్నికల మూడ్‌ను మరింత వేడెక్కిస్తున్నారు. గ్రామంలోని వయోవృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందేలా పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ఇద్దరు అభ్యర్థులు ఓటర్లతో భరోసా పెంచుతున్నారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తాము అంకితభావంతో పనిచేస్తామని ప్రచార బృందాలతో కలిసి తెలియజేస్తున్నారు. గన్యాగుల గ్రామంలో ఈసారి ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారనున్నాయని గ్రామ పెద్దలు చెబుతున్నారు. అభ్యర్థుల ప్రచార తీరు, ఇచ్చే హామీలు, ప్రజల్లో కలుగుతున్న చర్చలతో ఎన్నికల వేడి మరింతగా పెరుగుతోంది. ఎవరు పైచేయి సాధిస్తారు? అన్న దానిపై గ్రామంలో ఆసక్తి నెలకొంది.

యాచకులు లేని నగరమే లక్ష్యం...

రామగుండం కమిషనర్ అరుణశ్రీ...

గోదావరిఖని.**డిసెంబర్ 12(ఆకాంక్ష)** : రామగుండం నగరంలో ఎక్కడా యాచకులు కనిపించకూడదనే లక్ష్యంతో నగర పాలక సంస్థ సమష్టిగా చర్యలు చేపట్టనుంది. ఈ క్రమంలో శుక్రవారం స్మైల్ ప్రాజెక్ట్ పోస్టర్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే. అరుణశ్రీ ఆవిష్కరించారు. కమిషనర్ అరుణశ్రీ మాట్లాడుతూ, యాచక వృత్తిలో ఉన్న వారిని గుర్తించి పునరావసం కల్పించడం ద్వారా వారి జీవితాలను మెరుగుపరిచే లక్ష్యంతో స్మైల్ ప్రాజెక్టు రూపొందించబడిందని తెలిపారు. తిలక్ నగర్‌లోని స్మైల్ పునరావాస కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో ఉచిత వసతి, మూడు పూట భోజనం, వివిధ అంశాల్లో శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే వికలాంగులు, అనాథలు, నిరాధరణకు గురైనవారు యాచక వృత్తిలో ఉన్నట్లయితే నేరుగా కేంద్రంలో చేర్పించాలని, వీలుకాకపోతే నిర్వాహకులకు 7013584588, 8639717597కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతీ ప్రసాద్, సెక్రటరీ ఉమా మహేశ్వరరావు, మెప్మా టీఎంసీ మౌనిక, సీఓ ఊర్మిళ, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, స్మైల్ పునరావాస కేంద్ర నిర్వాహకులు నూనె లతా మోహన్, శరత్ మోహన్, మమత తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవాలు జరగాల్సిన ఇంటిలో అపార విషాదం...

ఓటర్లు గెలిపించిన ఇంటిలో కన్నీళ్లు...

భార్య గెలిచినా కొద్ది గంటల్లోనే భర్త మరణ వార్త...

మంథని.**డిసెంబర్ 12(ఆకాంక్ష)** : ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో జరిగిన దుర్ఘటనతో గ్రామం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. పంచాయతీ ఎన్నికల పోటీలో విజయాన్ని అందుకున్న కుటుంబంలో ఆనందం నెలకొనే లోపే, భర్త అనూహ్య మరణంతో తీరని విషాదం నెలకొంది.వివరాల్లోకి వెళ్తే..మచ్చుపేట గ్రామానికి చెందిన పోలుదాసరి శ్రీనివాస్ (38) తన భార్య శ్రీలతను పంచాయతీ ఎన్నికల్లో 4వ వార్డ్ మెంబర్ పదవికి పోటీ చేయించారు. ఎన్నికల ప్రచారంలో దంపతులు ఇద్దరు కలిసి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రజలతో కలసిన కుటుంబం కూడా ఎన్నికలలో విజయం సాధించాలని పరితపించిన శ్రీనివాస్%-%శ్రీలత దంపతులకు ఊహించని విషాదం ఎదురైంది.ఈనెల 9న తెలియని కారణాలతో శ్రీనివాస్ పురుగుల మందు సేవించడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు తొలుత ఆయనను పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు అనంతరం కరీంనగర్ దవాఖానకు తరలించగా ఆయన పరిస్థితి ఇంకా విషమించడంతో హైదరాబాదుకు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాస్ మరణించాడు.

ఓటర్లు గెలిపించారు కానీ ఇంట్లో కన్నీళ్లు...

దంపతులు ఇద్దరూ కలిసి ఎన్నో రోజులుగా ప్రచారం చేసిన వార్డ్ ఎన్నికలు భర్త మరణ యాతనలోనే కొనసాగాయి.రెండు రోజులుగా ఆసుపత్రుల్లో ప్రాణాలతో పోరాడుతున్న శ్రీనివాస్ పరిస్థితి తెలియకుండా, గ్రామంలో పోలింగ్ జరుగగా ఓటర్లు శ్రీలతను వార్డ్ మెంబర్‌గా గెలిపించారు.విజయోత్సవాలు జరగాల్సిన ఇంటిలో అపార విషాదం నెలకొంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన కొన్ని గంటల్లోనే భర్త మరణ వార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.విజయం కంటే ప్రాణం మిన్న అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే మరణానికి కారణం స్పష్టతలో లేదు.శ్రీనివాస్ పురుగుల మందు ఎందుకు సేవించాడన్న విషయం ఇంత వరకు స్పష్టంగా తెలియలేదు. కుటుంబంలో ఏదయినా వివాదం ఉందా? ఏదైనా ఒత్తిడి లేదా ఇతర సమస్యలున్నాయా? అన్న దానిపై కూడా స్పష్టత లేదు. కుటుంబ సభ్యులు పూర్తిగా దుఃఖ శోకంలో ఉండటంతో వివరాలు వెల్లడించలేక పోతున్నారు. శ్రీనివాస్ ఆకస్మిక మరణంతో మచ్చుపేట గ్రామం అంతా దుఃఖసాగరంలో మునిగి పోయింది. ఎన్నికల హడావుడి మధ్య చోటుచేసుకున్న ఈ విషాదకర సంఘటన గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

నగర పాలక సంస్థలో మహిళలకు ఉపాధి అవకాశాలు...

అమృత్ మిత్రలతో సంయుక్త సమావేశం...

గోదావరిఖని.**డిసెంబర్ 12(ఆకాంక్ష)** : రామగుండం నగర పాలక సంస్థలో ఆసక్తి ఉన్న మహిళలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే అరుణ శ్రీ శుక్రవారం వెల్లడించారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, అమృత్ మిత్రల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో, అమృత్ మిత్రల సేవలను వార్డు అధికారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వశక్తి మహిళలకు ఉపాధి కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించడం అమృత్ మిత్రల ప్రధాన ఉద్దేశం అని సమావేశంలో వివరించారు. ప్రాజెక్టులో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న మహిళలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించబడినట్లు కమిషనర్ జే అరుణ తెలిపారు. నల్లా బిల్లుల వసూలు, మొక్కలు నాటి సంరక్షించడం, నీటి శుద్ధత పరీక్ష, ఉద్యానవనాల నిర్వహణ, వాటర్ ట్యాంకుల శుభ్రపరచడం, పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ, తోటమాలి వంటి పనుల్లో మహిళల సేవలను వినియోగించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. నాన్ టెక్నికల్ పనులతో పాటు టెక్నికల్ పనులలో కూడా మహిళలకు శిక్షణ ఇస్తూ, వారి సేవలను సమర్థవంతంగా ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పని చేసిన గంటల ఆధారంగా బిల్లులు చెల్లించబడతాయని కమిషనర్ వివరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, ఎస్ఈ గురువీర, ఈఈ పీవీ రామన్, సెక్రటరీ ఉమా మహేశ్వర్ రావు, డీఈ షాబాజ్, ఏఈ తేజస్విని, మెప్మా డీఎంసీ మౌనిక, సీఓ ఊర్మిళ, శ్వేత, శమంత తదితరులు పాల్గొన్నారు.కార్పొరేషన్ కు మంజూరైన రూ.1.08 కోట్లతో అమృత్ మిత్రల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి.

అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి..

బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్...

ధర్మారం,**డిసెంబర్ 12(ఆకాంక్ష)** : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు.బీఆర్ఎస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈశ్వర్ పెద్దపెల్లి జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ తో కలిసి ధర్మారం మండలంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ధర్మారం మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి తుమ్మల రాంబాబు మానసకు, కొత్తూరులో బానోతు రాజేశ్వరి రాజేశం నాయక్కు ఆయన మద్దతు ప్రకటించారు.ప్రచార కార్యక్రమం అనంతరం ఈశ్వర్ ధర్మారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత ఆయన అక్కడే ప్రజలకు ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నిరాశపరిచినట్టు వివరించారు.మాజీ మంత్రి ఈశ్వర్ స్పష్టంగా చెప్పినట్టుగా, "ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ హామీలను గుర్తుంచుకుని, నిజాయతీతో పనిచేసే బీఆర్ఎస్ మద్దతు పొందిన అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.

భారీ ర్యాలీతో ప్రచార సమాప్తి...

కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సురభి ఊర్మిళమ్మ...

ఆదర్శ గ్రామ అభివృద్ధే లక్ష్యం

నాగర్‌కర్నూల్,**డిసెంబర్ 12(ఆకాంక్ష)** : గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ బలపరిచిన పెద్దముద్దునూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సురభి ఊర్మిళమ్మ హామీ ఇచ్చారు. శుక్రవారం ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా గ్రామంలో విస్తృత స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తుల శ్రేయస్సు, అభివృద్ధి, శాశ్వత సౌకర్యాల లక్ష్యంతో తాను పోటీ చేస్తున్నానని ఊర్మిళమ్మ స్పష్టం చేశారు.గ్రామ వీధుల్లో అట్టహాసంగా సాగిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే ఈ ఎన్నికలు పోటీ చేస్తున్నానని, గ్రామాన్ని మండలంలోని అత్యుత్తమ ఆదర్శ గ్రామంగా నిలపడానికి కృషి చేస్తానని ఆమె ఆకట్టుకునే శైలిలో ప్రజలకు హామీ ఇచ్చారు.

గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు...

పెద్దముద్దునూరు నుండి పరిసర గ్రామాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం జరిగేలా స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలతో చర్చించి వెంటనే చర్యలు తీసుకోనున్నట్లు ఊర్మిళమ్మ తెలిపారు. గ్రామంలోని సిసి రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, వీధిదీపాల స్థాపన, స్వచ్ఛమైన వాతావరణం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, ప్రజల మద్దతు తనకే అత్యంత శక్తి అని చెప్పిన ఆమె, అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందుకు నడిపే బాధ్యతను ప్రజలు తనపై ఉంచాలని కోరారు.ఈ ప్రచార ముగింపు ర్యాలీలో మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.పెద్దముద్దునూరు ప్రజల ఆశలు, గ్రామ అభివృద్ధిపై ఉన్న సంకల్పంతో ఊర్మిళమ్మ పోటీకి దిగిన తీరులో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. గ్రామం మొత్తం ఎన్నికల సందడి నిండిపోయి ప్రచార ముగింపు రోజున భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఓటర్లపై ఓడిపోయిన అభ్యర్థి ఆగ్రహం...

ఎన్నికల ఊహోత్మక సంఘటనల తర్వాత ఊరుమంట...

"నా పైసలు నాకు ఇచ్చేయండి"

మహబూబాబాద్,**డిసెంబర్ 12(ఆకాంక్ష)** : తెలంగాణలో గురువారం జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడి రాష్ట్ర వ్యాప్తంగా వర్గవర్గాల అభ్యర్థులు%-%ప్రజల మధ్య వివిధ స్పందనలు నేరుగా వెలుగులోకి వచ్చాయి. గెలిచిన అభ్యర్థులు సంబురాలే పర్వాలేదని, ఓటమిపాలైన వారు మాత్రం తమ అనుభూతులను వ్యక్తపరుస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ మండలం సోమ్లా తండాలో చోటుచేసుకున్న సంఘటన సోషల్ మీడియాలో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ పదవికి భూక్యా కౌసల్య పోటీ చేయగా, ఆమెకు 27 ఓట్ల తేడాతో ఇస్లావత్ సుజాత గెలుపొందారు. కౌసల్య తన ఓటమిని అసహ్యం వ్యక్తం చేస్తూ గ్రామస్తులపై ఆక్షేపణలు మొదలుపెట్టినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కౌసల్య ఇంటింటికీ వెళ్లి, "మేము మీకోసం డబ్బులు ఇచ్చాము. దానిపై ఓటు వేయకపోవడం గమనించలేము. మా ఖర్చు తిరిగి ఇవ్వండి, లేదా జెండా పట్టుకుని ప్రమాణం చేయాలని డిమాండ్ చేసింది. దీని వల్ల గ్రామంలో ఉద్రిక్తత ఉత్పన్నమై, ఓటర్లు మరియు ఓడిపోయిన అభ్యర్థి మధ్య ఘర్షణకు దారితీసింది. మాటా మాటా పెరిగిన వాగ్వాదం కొంత కాలం వరకు నియంత్రణకు రాకుండా పరిస్థితిని మరింత ఉద్రిక్తతకెత్తింది.ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీడియోల్లో కౌసల్య%-%ప్రజల మధ్య జరిగిన ఉద్రిక్త దృశ్యాలు స్పష్టంగా చూడవచ్చు. స్థానికులు ఈ వ్యవహారంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఎన్నికల సమయంలో ఇలాంటి పరిణామాలు మళ్ళీ కలగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంతనాలు చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా అధికారులు, గ్రామ పంచాయతీ నాయకుల సమన్వయంతో సంఘటనపై ఆరా ప్రారంభించారు. అయితే, కౌసల్య%-%గ్రామస్తుల మధ్య సంబంధాలు మరింత ఆందోళనగా మారింది. ఈ ఘటన తర్వాత ఎన్నికల విజేత సుజాత, గ్రామ ప్రజలతో శాంతియుత పరిష్కారం కోసం ప్రాధాన్యతగా చర్యలు ప్రారంభించారని అధికారులు పేర్కొన్నారు. మొత్తంగా, గ్రామస్థుల ఆందోళన మరియు ఓటమి ఆవేదన కలసి ఏర్పడిన ఈ సంఘటన స్థానిక రాజకీయ చర్చల్లో కొత్త ఊహోత్మక దృశ్యాలను సృష్టించింది.

కొత్త భారత్ టాక్సీ యాప్.. ఓలా, ఉబర్‌లతో పోటీ.. ప్రత్యేకతలు ఇవే!

ఈ యాప్ అన్ని రకాల వాహనాలు.. స్కూటర్లు, బైక్‌లు, ఆటోలు, క్యాబ్‌లు ఒకే ప్లాట్‌ఫామ్‌పై అందిస్తుంది. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా వాహనాన్ని ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. భారత్ టాక్సీ యాప్‌ను భారతదేశంలోని అనేక ప్రధాన సహకార సంస్థలు, భారతదేశంలో క్యాబ్ బుకింగ్ మార్కెట్ ఎక్కువగా ఓలా, ఉబర్‌ల నియంత్రణలో ఉంది. కానీ ఇది గణనీయంగా మారబోతోంది. దేశంలో మొదటిసారిగా పూర్తిగా డ్రైవర్ యాజమాన్యంలో ఉండే యాప్ ప్రారంభించబడుతోంది. ఈ యాప్ పేరు భారత్ టాక్సీ. అలాగే ఇది డ్రైవర్లకు అధిక ఆదాయాలు, ఎక్కువ హక్కులు, పూర్తి పారదర్శకతను అందిస్తుందని ప్రభుత్వం పార్లమెంటులో పేర్కొంది. ప్రారంభించిన తర్వాత ఈ యాప్ దేశవ్యాప్తంగా ఓలా, ఉబర్‌లతో నేరుగా పోటీపడుతుంది. భారత్ టాక్సీని ప్రభుత్వ శాఖ వాటా లేని బహుళ-రాష్ట్ర సహకార సంస్థ సహకర్ టాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. ఈ యాప్ ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది డ్రైవర్ల స్వంతం అవుతుంది. డ్రైవర్లు తమ మొత్తం ఆదాయాన్ని ఉంచుకోగలుగుతారు. ఎటువంటి కమీషన్లు లేదా మీకు తెలియకుండా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు. వారు ప్రతి సంవత్సరం లాభాల వాటా, డివిడెండ్ కూడా అందుకుంటారు. ఇప్పటివరకు ఢిల్లీ, సౌరాష్ట్రలోని 51,000 కంటే ఎక్కువ మంది డ్రైవర్లు ఈ యాప్‌లో చేరారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద డ్రైవర్-యాజమాన్య ప్లాట్‌ఫామ్‌గా మారింది.

ఢిల్లీ, గుజరాత్‌లలో సాఫ్ట్ లాంచ్ ఇప్పటికే ప్రారంభమైంది:

భారత్ టాక్సీ యాప్ డిసెంబర్ 2, 2025 నుండి ఢిల్లీ, గుజరాత్‌లలో సాఫ్ట్-లాంచ్ అయ్యింది. ఈ యాప్ ప్రస్తుతం ఆండ్రాయిడ్‌లో అందుబాటులో ఉంది. త్వరలో %ఱూ% వెర్షన్ కూడా రానుంది. ఈ యాప్ స్కూటర్లు, బైక్‌లు, ఆటోలు, టాక్సీలు, కార్లను ఒకే ప్లాట్‌ఫామ్‌పై కనెక్ట్ చేస్తుంది.

భారత్ టాక్సీ యాప్‌లో ప్రత్యేకత ఏమిటి?

భారత్ టాక్సీ యాప్ సులభంగా, సురక్షితంగా, పారదర్శకంగా ఉండేలా రూపొందించింది. ఇది సరళమైన ఇంటర్‌ఫేస్, బుకింగ్ రైడ్‌ల కోసం తక్కువ దశలు, వేగవంతమైన సేవను అందిస్తుంది. వినియోగదారులకు ఇబ్బంది లేని ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది.

ఛార్జీలు, ట్రాకింగ్‌లో పూర్తి పారదర్శకత:

ఈ యాప్ నిజమైన ఛార్జీలను ప్రదర్శిస్తుంది. ఎటువంటి దాచిన ఛార్జీలను కలిగి ఉండదు. ప్రయాణికులకు ప్రత్యక్ష ట్రాకింగ్ లభిస్తుంది. ఈ యాప్ సులభంగా ఉపయోగించడానికి బహుళ భాషలలో అందుబాటులో ఉంటుంది. భారత్ టాక్సీ డ్రైవర్లు, ప్రయాణికులకు 24ఐ7 సహాయాన్ని అందిస్తుంది. ఢిల్లీ పోలీసుల సహకారంతో భద్రతా లక్షణాలను అభివృద్ధి చేస్తున్నారు. ప్రతి డ్రైవర్‌ను పూర్తిగా పరిశీలిస్తారు.

ఏ వాహనాలు అందుబాటులో ఉంటాయి?

ఈ యాప్ అన్ని రకాల వాహనాలు.. స్కూటర్లు, బైక్‌లు, ఆటోలు, క్యాబ్‌లు ఒకే ప్లాట్‌ఫామ్‌పై అందిస్తుంది. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా వాహనాన్ని ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. భారత్ టాక్సీ యాప్‌ను భారతదేశంలోని అనేక ప్రధాన సహకార సంస్థలు, IFFCO, NCDC, AMUL (GCMMF), NABARD, NDDB, NCEL, KRIBHCO, Sahkar Bharati వంటి సంస్థలు మద్దతు ఇస్తున్నాయి. ఈ యాప్‌లో ప్రభుత్వ పెట్టుబడి లేదు. మొత్తం మోడల్ డ్రైవర్లు, సహకార సంస్థలపై ఆధారపడి ఉంటుంది.

కేవలం రూ.436తో రూ.2 లక్షల బీమా..

కేంద్రం అదిరిపోయే స్కీమ్.. ఇలా దరఖాస్తు చేసుకోండి!

ఈ పథకం మరొక లక్షణం 'ఆటో-డెబిట్' వ్యవస్థ. ఇది వినియోగదారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రీమియం చెల్లించడానికి మీరు ప్రతి సంవత్సరం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. లేదా లైన్‌లో నిలబడాల్సిన అవసరం లేదు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన' దేశంలోని సామాన్య పౌరులకు నిజమైన భద్రతా కవచంగా మారుతోంది. నేటి కాలంలో ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్తును భద్రపరచాలని కోరుకుంటారు. కానీ చాలా మంది ఖరీదైన బీమా ప్రీమియం కారణంగా వెనుకంజ వేస్తున్నారు. అటువంటి సమయంలో మోడీ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరంలా మారింది. మీరు మీ కుటుంబానికి చాలా తక్కువ ఖర్చుతో గొప్ప ఆర్థిక భద్రతను అందించాలనుకుంటే ఈ పథకం ఉత్తమ ఎంపిక. సంవత్సరానికి కేవలం రూ.436 నామమాత్రపు ప్రీమియంతో ప్రభుత్వం మీకు రూ.2 లక్షల జీవిత బీమా రక్షణను అందిస్తుంది. ఇది అత్యవసర సమయాల్లో కుటుంబానికి గొప్ప మద్దతును అందిస్తుంది. దేశంలోని అత్యంత దుర్బల వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఆదాయం తక్కువగా ఉండి ఖరీదైన ప్రైవేట్ బీమా పాలసీలను కొనుగోలు చేయలేని కుటుంబాల కోసం ఈ పథకం ప్రత్యేకంగా రూపొందించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అనేది స్వచ్ఛమైన టర్మ్ బీమా పథకం. దీనిని ఇప్పటివరకు దేశంలోని కోట్లాది మంది ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. ఇంటి యజమాని లేదా కుటుంబ యజమాని అకాల మరణిస్తే వెనుకబడిన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదు. ఈ పథకం అతిపెద్ద లక్షణం దాని చాలా తక్కువ, సరసమైన ప్రీమియం. మీరు మొత్తం సంవత్సరానికి రూ.436 మాత్రమే చెల్లించాలి. దీనిని రోజుకు లెక్కిస్తే రూ.1.20 కంటే తక్కువ. ఇంత తక్కువ మొత్తానికి మీకు రూ.2 లక్షల వార్షిక జీవిత బీమా కవర్ లభిస్తుంది. పాలసీదారుడు ఏదైనా కారణం వల్ల మరణిస్తే అతని నామినీ (వారసుడు)కి ప్రభుత్వం రూ.2 లక్షల తక్షణ సహాయం చెల్లిస్తుంది. ఈ మొత్తం కష్ట సమయాల్లో కుటుంబానికి పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. ఈ పథకాన్ని గరిష్టంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం అర్హత నియమాలను సులభంగా ఉన్నాయి. 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల ఏ వ్యక్తి అయినా ఈ పథకం ప్రయోజనాన్ని పొందవచ్చు. దీని కోసం మీరు పోస్టాఫీసులో లేదా ఏదైనా బ్యాంకులో పొదుపు ఖాతాను కలిగి ఉండటం తప్పనిసరి. ఈ పథకంలో చేరడానికి ఎటువంటి వైద్య పరీక్షలు అవసరం లేదు. మీరు ఒక సాధారణ సమ్మతి పత్రాన్ని నింపడం ద్వారా ఈ రక్షణ కవర్‌ను పొందవచ్చు. ఈ పథకం మరొక లక్షణం 'ఆటో-డెబిట్' వ్యవస్థ. ఇది వినియోగదారులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రీమియం చెల్లించడానికి మీరు ప్రతి సంవత్సరం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. లేదా లైన్‌లో నిలబడాల్సిన అవసరం లేదు. మీరు ఫారమ్‌ను పూరించి ఆటో-డెబిట్‌ను అనుమతించిన తర్వాత ప్రతి సంవత్సరం మే 31కి ముందు మీ బ్యాంక్ ఖాతా నుండి రూ.436 స్వయంచాలకంగా కట్ అవుతుంది. అయితే ఏడాదికి స్కీమ్ రెన్యూవల్ అయ్యే సమయంలో మీ బ్యాంకు అకౌంట్‌లో ఈ మొత్తాన్ని ఉంచడం తప్పనిసరి అని గుర్తించుకోండి. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో చేరే ప్రక్రియ కూడా చాలా సులభం, పారదర్శకంగా ఉంటుంది. మీరు మీకు ఖాతా ఉన్న బ్యాంకుకు వెళ్లి సూచించిన ఫారమ్‌ను పూరించవచ్చు. ఇది కాకుండా ఇప్పుడు చాలా బ్యాంకులు నెట్ బ్యాంకింగ్, మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నాయి. దరఖాస్తు చేసుకునేటప్పుడు మీరు ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు (ప్రూఫ్), బ్యాంక్ పాస్‌బుక్, నామినీ వివరాలను తీసుకెళ్లాలి. మీ మొబైల్ నంబర్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయడం కూడా అవసరం అంతిమంగా ఈ పథకం కేవలం భీమా మాత్రమే కాదు, మీ కుటుంబం పట్ల మీ బాధ్యతకు చిహ్నం. సంవత్సరానికి కేవలం రూ.436 మొత్తాన్ని ఆదా చేయడం ద్వారా మీరు మీ కుటుంబానికి రూ.2 లక్షల రక్షణ కల్పించవచ్చు. మీరు ఇంకా ఈ పథకంలో చేరకపోతే ఈరోజే మీ బ్యాంకును సంప్రదించి మీ కుటుంబ భవిష్యత్తును భద్రపరచండి. ఈ చిన్న నిర్ణయం భవిష్యత్తులో పెద్ద ఇబ్బందుల నుండి మిమ్మల్ని కాపాడుతుంది.

పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయా..?

పుతిన్ భారత పర్యటన వేళ కీలక పరిణామాలు..

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. ఈ పర్యటన నేపథ్యంలో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలు, భారత్‌కు చమురు రాయితీలు, డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీ వాడకం వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. అమెరికా ఆంక్షలు, సుంకాల మధ్య ఈ పర్యటన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటన నేపథ్యంలో అనేక కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అమెరికా సహా యూరోపియన్ దేశాలు ఈ పర్యటనను నిశితంగా గమనిస్తున్నాయి. కాగా పుతిన్ పర్యటన నేపథ్యంలో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర 0.21శాతం తగ్గి బ్యారెల్‌కు 62.32 డాలర్ల వద్ద ఉండగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ఆయిల్ 0.20శాతం తగ్గి బ్యారెల్‌కు 58.52 డాలర్ల వద్ద ఉంది. గత కొన్ని రోజులుగా క్రూడ్ ధర 1.2శాతం తగ్గింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య త్వరలో శాంతి చర్చలు ప్రారంభమయ్యే అవకాశం ఉందనే వార్తలతో ప్రపంచ అస్థిరత తగ్గుతుందని భావించి, పెట్టుబడిదారులు చమురు కొనుగోలును నిలిపివేశారు.

భారత్‌కు రష్యా రాయితీలు?

భారతదేశంతో తమ స్నేహాన్ని బలోపేతం చేసుకోవడానికి, రష్యా ముడి చమురు ఎగుమతుల్లో మరిన్ని రాయితీలు ఇచ్చే అవకాశం ఉంది. దీని కారణంగా, భారత్ మరింత తక్కువ ధరకు ముడి చమురును పొందే అవకాశం ఉంది. దీని ప్రభావం దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల్లో తగ్గుదల రూపంలో కనిపించవచ్చు. అయితే భారత్ ఇప్పటికే రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను తగ్గించినట్లు వార్తలు వెలువడటం ఈ పర్యటన ముందు గమనార్హం.

శాంతి చర్చలపై పుతిన్ ప్రకటన?

రష్యా-ఉక్రెయిన్ శాంతి ప్రక్రియపై పుతిన్ తన భారత పర్యటన సందర్భంగా పెద్ద ప్రకటన చేస్తారని అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. బుధవారం పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాన ప్రతినిధులు దాదాపు ఐదు గంటల పాటు చర్చలు జరిపారు. అయితే శాంతి ప్రక్రియపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు. రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరితే, ప్రపంచ అస్థిరత తగ్గి, ముడి చమురు ధరలు మరింత పడిపోతాయని భావిస్తున్నారు.

డాలర్‌కు ప్రత్యామ్నాయంపై చర్చ

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దని అమెరికా నిరంతరం భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. డాలర్, రూపాయి మధ్య మారకపు రేటులో వ్యత్యాసం భారతీయ కొనుగోలుదారులను ప్రభావితం చేస్తోంది. గతంలో భారత్ డాలర్లకు బదులుగా రియాల్స్, చైనా కరెన్సీలను ఉపయోగించింది. ఇప్పుడు చమురు కొనుగోలు చేయడానికి డాలర్లు, చైనా కరెన్సీ, రియాల్స్ కాకుండా ఇతర కరెన్సీలను ఉపయోగించడానికి ఇరు దేశాలు ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది.

అమెరికా సుంకం ప్రభావం

ఏప్రిల్ 2022 నుండి జూన్ 2025 వరకు రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్ 17 బిలియన్ డాలర్లు ఆదా చేసింది. అయితే ఈ కొనుగోళ్ల కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ ఎగుమతులపై భారీగా సుంకాలు విధించారు. ఈ అదనపు సుంకాల వల్ల భారత ఎగుమతులకు దాదాపు 37 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా. దీని ఫలితంగా దేశ జీడీపీ వృద్ధి రేటు 1 శాతం తగ్గే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. పుతిన్ పర్యటనలో ముడి చమురు సరఫరా, కరెన్సీ మార్పిడి, రక్షణ రంగ సహకారం వంటి అంశాలపై కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది.

మారుతి జిమ్నీ కోసం ఐదు సంవత్సరాల రుణానికి నెలవారీ EMI ఎంత?

మీరు వాహనాన్ని రుణంపై కూడా కొనుగోలు చేయవచ్చు. మీరు ప్రారంభంలో చిన్న డౌన్ పేమెంట్ చేయాలి. అలాగే మిగిలిన మొత్తం ఈఎంఐలుగా మారుతుంది. వీటిని మీరు రుణ వ్యవధి అంతటా నెలవారీగా చెల్లించవచ్చు. మారుతి సుజుకి జిమ్నీలో అత్యధికంగా.. మారుతి జిమ్నీ ఒక విలాసవంతమైన 5-సీట్ల ఆఫ్-రోడ్ %ాఖఎ%. ఈ మారుతి సుజుకి కారు ఎక్స్-షోరూమ్ ధర రూ.12.32 లక్షల నుండి ప్రారంభమై రూ.14.45 లక్షల వరకు ఉంటుంది. ఈ ఆఫ్-రోడ్ ఎస్‌యూవీని కొనుగోలు చేయడానికి ఒకేసారి పూర్తి చెల్లింపు చేయవలసిన అవసరం లేదు. మీరు వాహనాన్ని రుణంపై కూడా కొనుగోలు చేయవచ్చు. మీరు ప్రారంభంలో చిన్న డౌన్ పేమెంట్ చేయాలి. అలాగే మిగిలిన మొత్తం ఈఎంఐలుగా మారుతుంది. వీటిని మీరు రుణ వ్యవధి అంతటా నెలవారీగా చెల్లించవచ్చు.

5 సంవత్సరాల రుణానికి ఎంత %ుువీ×% చెల్లించాలి?

మారుతి సుజుకి జిమ్నీలో అత్యధికంగా అమ్ముడైన మోడల్ ఆల్ఫా (పెట్రోల్). ఈ మోడల్ ధర రూ.13.23 లక్షలు. మీరు ఈ జిమ్నీ మోడల్‌ను కొనుగోలు చేయడానికి ఐదు సంవత్సరాల రుణం తీసుకుంటే 9% వడ్డీ రేటుతో మీరు నెలకు సుమారు రూ.24,700 %ుువీ×% చెల్లించాలి. లోన్ తీసుకున్న తర్వాత వచ్చే 60 నెలల పాటు ఈ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. మీరు ప్రతి నెలా రూ.30,000 వరకు %ుువీ×%లు చెల్లించగలిగితే మీరు ఈ రుణాన్ని నాలుగు సంవత్సరాలలో కూడా పూర్తి చేయవచ్చు. ఈ మారుతి కారు కోసం నాలుగు సంవత్సరాల రుణానికి నెలవారీ %ుువీ×% చెల్లింపు 9 శాతం వడ్డీతో రూ.29,700 చెల్లించాలి. మీరు జిమ్నీని కొనడానికి తక్కువ %ుువీ×% మొత్తాన్ని చెల్లించాలనుకుంటే, మీరు 9 శాతం వడ్డీ రేటుతో ప్రతి నెలా దాదాపు రూ. 21,500 వాయిదాను డిపాజిట్ చేయాలి. మీరు మారుతి జిమ్నీని కొనడానికి ఏడు సంవత్సరాలు రుణం తీసుకుంటే, రుణం తీసుకున్న తర్వాత మీరు 84 నెలల పాటు ప్రతి నెలా దాదాపు రూ. 19,200 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. మారుతి జిమ్నీ లేదా మరేదైనా కారు కోసం రుణం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవడం ముఖ్యం. కార్ కంపెనీలు, బ్యాంకుల మధ్య వేర్వేరు పాలసీల కారణంగా మొత్తం, గణాంకాలు మారవచ్చని గుర్తించుకోండి. ఎందుకంటే వడ్డీ రేట్లలో మార్పులు, కారు ధరలో మార్పు తదితర కారణంగా మీరు చెల్లించే నెలవారీ మొత్తం పెరగవచ్చు.. లేదా తగ్గవచ్చు.

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎలోన్ మస్క్..

ఇందులో ఎవరికి ఎక్కువ సంపద ఉంది?

పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్ట్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్‌లో 5 మిలియన్ల.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సంబంధించి వార్తల్లో నిలిచారు. ఇంతలో ఎలోన్ మస్క్ ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. అందుకే మీరు వ్లాదిమిర్ పుతిన్ ధనవంతుడా లేక టెస్లా యజమాని ఎలోన్ మస్క్ అనే డౌట్ రావచ్చు. ఎవరి దగ్గర ఎక్కువ సంపద ఉందో తెలుసుకుందాం.

ఎలోన్ మస్క్ సంపద

ముందుగా ఎలోన్ మస్క్ సంపద గురించి తెలుసుకుందాం. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. ఎలోన్ మస్క్ నికర ఆస్తుల విలువ దాదాపు %వి%500 బిలియన్లు (సుమారు రూ. 45 లక్షల కోట్లు). టెస్లాతో సహా ఏడు కంపెనీలకు ఎలోన్ మస్క్ సహ వ్యవస్థాపకుడు. టెస్లాతో పాటు మస్క్ రాకెట్ తయారీ సంస్థ స్పేస్‌ఎక్స్‌ను కూడా కలిగి ఉన్నారు. ఆయన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ వ్యవస్థాపకుడు. నికర విలువ పరంగా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. అయితే పుతిన్ అపారమైన సంపద కలిగి ఉన్నారని, ఆయన కంటే కూడా ధనవంతుడని మస్క్ స్వయంగా చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే పుతిన్ ఎంత సంపద కలిగి ఉన్నారో తెలుసుకుందాం. ది వీక్ ప్రకారం.. రష్యన్ అధ్యక్షుడి వార్షిక ఆదాయం కేవలం %వి%140,000 (సుమారు రూ.12.6 మిలియన్లు). అతని ఆస్తులలో 800 చదరపు అడుగుల చిన్న అపార్ట్‌మెంట్, ఒక ట్రైలర్, మూడు కార్లు ఉన్నాయి. అయితే, కథ మరొక వైపు చాలా దిగ్భ్రాంతికరంగా ఉంది. ఆర్థిక దిగ్గజం, రష్యాలో ప్రధాన పెట్టుబడిదారుడు బిల్ బ్రౌడర్ పుతిన్ నిజమైన నికర ఆస్తుల విలువ దాదాపు %వి%200 బిలియన్లు (సుమారు రూ.18,000 బిలియన్లు) ఉండవచ్చని పేర్కొన్నారు. బ్రౌడర్ ప్రకారం.. 2003లో రష్యన్ బిలియనీర్ మిఖాయిల్ ఖోడోర్కోవ్స్కీ జైలు పాలైనప్పుడు పుతిన్ అపారమైన సంపద పేరుకుపోవడం ప్రారంభమైంది.

7 వేల కార్ల యజమాని:

పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్ట్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్‌లో 5 మిలియన్ల రూపాయల విలువైన బంగారు టాయిలెట్ ఉందని చెబుతారు. ఇంకా పుతిన్ ఖరీదైన గడియారాల సంపదను కూడా కలిగి ఉన్నారు. అతని గడియారాల సేకరణ విలువ 50 మిలియన్ రూపాయలు. పుతిన్ వద్ద 7 బిలియన్ రూపాయల విలువైన సూపర్‌యాట్ ఉంది. అయితే ఎక్కువగా చర్చలో ఉన్న ఆస్తి నల్ల సముద్రం తీరంలో ఉన్న పుతిన్ రహస్య భవనం. దీని విలువ 100 బిలియన్ రూపాయలు అని నివేదికలు చెబుతున్నాయి.

వారిని గుర్తించాం..

అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్‌పై కేంద్రం కీలక ప్రకటన..!

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలు మరచిపోయిన డబ్బును వారికి తిరిగి ఇవ్వవచ్చని తెలియజేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు. వారు చేయాల్సిందల్లా దానిని గుర్తించడం. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా అవగాహనను వ్యాపింపజేస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా లేదా.. భారతదేశంలో లక్షలాది మంది ప్రజలు క్లెయిమ్ చేయని డిపాజిట్స్ ఎన్నో ఉన్నాయి. ఇప్పటికే ఆ డబ్బులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. క్లెయిమ్ చేయని డిపాజిట్స్‌ను కూడా వారి కుటుంబాలు తెలుసుకోలేకపోయాయి.వారి కుటుంబాలు కూడా వాటిని తెలుసుకోలేరు. పాత బ్యాంకు ఖాతాలు, మరచిపోయిన లు, మూసివేసిన ఖాతాలు, మెచ్యూరిటీ డిపాజిట్లు, పాత షేర్లు కలిపి, బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో క్లెయిమ్ చేయని మొత్తం సుమారు 67,000 కోట్లు (సుమారు 67 బిలియన్లు). కానీ ఇప్పుడు ప్రభుత్వం, ఆర్బీఐ ఈ క్లెయిమ్ చేయని మొత్తాన్ని దాని నిజమైన యజమానులకు తిరిగి ఇవ్వడానికి ఒక ప్రధాన ప్రచారాన్ని ప్రారంభించాయి. ఇప్పటివరకు ఈ క్లెయిమ్ చేయని మొత్తంలో రూ.10,000 కోట్లకు పైగా (సుమారు 10 బిలియన్లు) దాని నిజమైన యజమానులకు తిరిగి అందించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. గత మూడు సంవత్సరాలలో బ్యాంకులు రూ.10,297 కోట్లను చాలా కాలంగా మరచిపోయిన లేదా నిష్క్రియాత్మక ఖాతాల్లో ఉన్న వ్యక్తులకు తిరిగి ఇచ్చాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు . ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 2025 వరకు, 3.3 మిలియన్లకు పైగా నిలిచిపోయిన ఖాతాలు తిరిగి యాక్టివ్ చేసినట్లు తెలిపారు. క్లెయిమ్ చేయని డిపాజిట్లలో రూ.10,297 కోట్ల మొత్తాన్ని నిజమైన యజమానులకు లేదా వారి వారసులకు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు.

ప్రభుత్వ ప్రచారం: 'మీ డబ్బు, మీ హక్కు'

2025 అక్టోబర్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలు మరచిపోయిన డబ్బును వారికి తిరిగి ఇవ్వవచ్చని తెలియజేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు. వారు చేయాల్సిందల్లా దానిని గుర్తించడం. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా అవగాహనను వ్యాపింపజేస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా లేదా ఇతర ఆర్థిక సంస్థలలో ఉన్న క్లెయిమ్ చేయని డబ్బును ఎలా తిరిగి పొందాలో ప్రజలకు తెలియజేస్తుంది. అదనంగా క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లను కనుగొని క్లెయిమ్ చేసే ప్రక్రియను సులభతరం చేయడానికి ఆర్బీఐ ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఏ డబ్బును 'క్లెయిమ్ చేయనిది'గా పరిగణిస్తారు?

ఒక ఖాతాలో 10 సంవత్సరాలుగా ఎటువంటి కార్యకలాపాలు జరగకపోతే, బ్యాంకులు దానిని "అన్‌క్లెయిమ్డ్"గా పరిగణిస్తాయి. అటువంటి ఖాతాలలో పొదుపు ఖాతాలు, కరెంట్ ఖాతాలు, %ఖీణ%లు, ఉపసంహరించుకోని మెచ్యూరిటీ డిపాజిట్లు ఉన్నాయి.

ఆటకే అందం తెచ్చిన ఆటగాడు మెస్సీ.. ఒళ్లు గగుర్పొడిచే ప్రస్థానం

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. అతను సాధించిన రికార్డులు చెప్పుకోవడానికే రోజులు పడుతుంది. ఆధునిక ఫుట్‌బాల్‌లో అతనొక ప్రత్యేకమైన క్రీడాకారుడు. అంతర్జాతీయ వేదికల మీదనే కాకుండా.. క్లబ్ మ్యాచులలో కూడా ఎన్నో అసాధారణ ఘనతలు సాధించి ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా గుర్తింపు సంపాదించుకున్నాడు. రేపు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ.. మెస్సీఫుట్‌బాల్ మ్యాచ్ కోసం నగరానికి! లియోనల్ మెస్సీ పూర్తి పేరు లియోనల్ ఆండ్రస్ మెస్సీ. 24 జూన్ 1987లో అర్జెంటినాలోని జన్మించాడు. తండ్రిపేరు జార్జ్ మెస్సీ, తల్లి మారియా. చిన్నప్పటినుంచే మెస్సీకి క్రీడలపై ఆసక్తి చూపేవాడు. మెస్సీని ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా తీర్చి దిద్దడంలో అతనని అమ్మమ్మ పాత్ర కీలకం. మెస్సీ శిక్షణకు, మ్యాచులకు ఆమె తోడుగా వెళ్లడంతో పాటు, డబ్బులు ఇస్తుండేది. మెస్సీ పదకొండు సంవత్సరాల వయసున్నప్పుడు ఆమె మరణించింది. ఆమె మరణాన్ని జీర్ణించుకోలేకపోయాడు. ఆ తర్వాత చాలా ప్రమాదకరమైన వ్యాధితో మెస్సీ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సకాలంలో చికిత్స దొరక్క చాలా ఇబ్బందులు పడ్డాడు. కుటుంబమంతా శ్రమించి అతని వైద్యానికి డబ్బులు సమకూర్చేది. దాదాపు చావు అంచులోకి వెళ్లిన మెస్సీకి.. బార్సీలోనాకు చెందిన కోచ్ సాయం చేశాడు. బదులుగా బార్సీలోనా జట్టుకు మెస్సీ ఆడాల్సి ఉంటుందని కండిషన్ పెట్టాడు. దీనికి మెస్సీతో పాటు కుటుంబం మొత్తం అంగీకరించింది. మెస్సీ కోలుకున్న తర్వాత కుటుంబం మొత్తం స్పెయిన్‌కు షిఫ్ట్ అయింది. 2003లో 16 ఏళ్ల వయసులో మెస్సీ తన మొదటి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడారు. మెస్సీ ప్రదర్శనకు అవక్కాయిన సెలక్టర్లు.. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆడే అవకాశం కల్పించారు. 17 ఆగస్టు 2007న మెస్సీ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత మెస్సీ ఎప్పుడూ వెనుదిరిగి చూడలేదు. ఒకదాని తర్వాత ఒకటి సాధించుకుంటూ వెళ్లాడు. రికార్డులు సృష్టించాడు. 2012లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డులోనూ చోటు దక్కించుకుంటున్నాడు. 2022 ఫిఫా ప్రపంచ కప్, ఒలింపిక్ స్వర్ణం, అనేక క్లబ్, వ్యక్తిగత ట్రోఫీలు గెలుచుకున్నాడు. ప్రస్తుతం అతన్ని ఫుట్‌బాల్ రారాజుగా క్రీడా లోకం పిలుచుకుంటోంది. ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న క్రీడాకారుడు హైదరాబాద్‌కు వస్తుండటం, ఇక్కడ ఓ మ్యాచ్ ఆడుతుండటం అందరినీ ఆకట్టుకుంటోంది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే మెస్సీతో మ్యాచ్ ఆడాలనుకోవడం మెస్సీ గొప్పతనానికి నిదర్శనం. హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా ఈనెల 13న మ్యాచ్ జరుగనుంది. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ ను చూసేందుకు ఫుట్ బాల్ అభిమానులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే టికెట్లు అన్నీ అమ్ముడయ్యాయి. మెస్సీ మ్యాచ్ కోసం పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

తిలక్ పోరాడినా... తప్పని ఓటమి

రెండో టి20లో భారత్ పరాజయం

51 పరుగులతో దక్షిణాఫ్రికా గెలుపు

క్వింటన్ డికాక్ 90

ఆదివారం మూడో టి20 మ్యాచ్

తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్ తర్వాతి పోరులో సునాయాసంగా తలవంచింది. పేలవ బౌలింగ్‌తో 22 అదనపు పరుగులు ఇచ్చి మరీ ప్రత్యర్థి భారీ స్కోరుకు కారణమైన జట్టు బ్యాటింగ్‌లోనూ తేలిపోయింది. బ్యాటింగ్‌లో డికాక్ మెరుపులతో పాటు మంచులో కూడా పట్టు తప్పకుండా వేసిన బౌలింగ్‌తో సఫారీలు పైచేయి సాధించారు. హైదరాబాదీ తిలక్ వర్మ ఒంటరి పోరాటం మినహా ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో టీమిండియాకు పరాజయం తప్పలేదు న్యూ చండీగఢ్: భారత్, దక్షిణాఫ్రికా మధ్య టి20 సిరీస్ 1-1తో సమమైంది. గురువారం జరిగిన రెండో టి20లో దక్షిణాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (46 బంతుల్లో 90బీ 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ చేజార్చుకోగా... చివర్లో డొనొవాన్ ఫెరీరా (16 బంతుల్లో 30 నాటౌట్‌బీ 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. భారత్ ఏకంగా 22 ఎక్స్‌ట్రాలు ఇవ్వగా, ఇందులో 16 వైడ్‌లు ఉన్నాయి. అనంతరం భారత్ 19.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. తిలక్ వర్మ (34 బంతుల్లో 62బీ 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా, బార్ట్‌మన్‌కు 4 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల మధ్య మూడో టి20 ఆదివారం ధర్మశాలలో జరుగుతుంది. సమష్టి ప్రదర్శన... ఓపెనర్ డికాక్ దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను దూకుడుగా మొదలు పెట్టగా, హెన్‌డ్రిక్స్ (8) విఫలమయ్యాడు.అర్ష్ దీప్ ఓవర్లో 4, 6 కొట్టిన డికాక్ బ్రూమ్రా ఓవర్లో మరో సిక్స్ బాదాడు. పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 53 పరుగులకు చేరింది. మార్క్‌రమ్ (26 బంతుల్లో 29బీ 1 ఫోర్, 2 సిక్స్‌లు) నెమ్మదిగా ఆడగా, జోరు కొనసాగిస్తూ డికాక్ 26 బంతుల్లోనే (4 ఫోర్లు, 4 సిక్స్‌లతో) అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వరుణ్ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన మార్క్‌రమ్ అదే ఓవర్లో వెనుదిరిగాడు. మరోవైపు అర్ధ సెంచరీ తర్వాత డికాక్ తాను ఆడిన తర్వాతి 19 బంతుల్లోనే 43 పరుగులు రాబట్టాడు. అయితే సెంచరీకి చేరువైన దశలో కీపర్ జితేశ్ చురుకుదనం కారణంగా డికాక్ దురదృష్టవశాత్తూ రనౌటయ్యాడు. బ్రెవిస్ (14) ఎక్కువ సేపు నిలవలేకపోయినా... ఫెరీరా, మిల్లర్ (12 బంతుల్లో 20 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 1 సిక్స్) భాగస్వామ్యం జట్టుకు భారీ స్కోరును అందించింది. బ్రూమ్రా వేసిన చివరి ఓవర్లో ఫెరీరా రెండు సిక్సర్లు బాదాడు. తొలి 10 ఓవర్లలో 90 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా తర్వాతి 10 ఓవర్లలో 123 పరుగులు రాబట్టింది. ఓపెనర్లు విఫలం... శుబ్‌మన్ గిల్ (0) తాను ఆడిన తొలి బంతికే వెనుదిరగ్గా, 2 సిక్స్‌లు బాదిన అభిషేక్ శర్మ (17) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. సూర్యకుమార్ (5) వైఫల్యాల బాట కొనసాగగా, మూడో స్థానంలో వచ్చిన అక్షర్ పటేల్ (21) పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే ఫోర్, సిక్స్‌తో ఖాతా తెరిచిన తిలక్ ఆ తర్వాత కూడా నాలుగు బంతుల వ్యవధిలో రెండు సిక్స్‌లు బాది ఆధిపత్యం ప్రదర్శించాడు. ఎన్‌గిడి బౌలింగ్‌లో మరో సిక్స్‌తో 27 బంతుల్లో అతని హాఫ్ సెంచరీ పూర్తయింది. అయితే హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 20బీ 1 సిక్స్) ఆశించినంత వేగంగా ఆడలేకపోయాడు. ఆ తర్వాత తిలక్, జితేశ్ శర్మ (17 బంతుల్లో 27బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కలిసి గెలిపించేందుకు పోరాడినా లాభం లేకపోయింది. 14 బంతుల్లో 57 పరుగులు చేయాల్సిన స్థితిలో భారత్ 9 బంతుల వ్యవధిలో 5 పరుగులు మాత్రమే జోడించి చివరి 5 వికెట్లు కోల్పోయింది. సఫారీలు ఒకే ఒక వైడ్ వేయడం విశేషం! స్కోరు వివరాలు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (రనౌట్) 90బీ హెన్‌డ్రిక్స్ (బి) వరుణ్ 8బీ మార్క్‌రమ్ (సి) అక్షర్ (బి) వరుణ్ 29బీ బ్రెవిస్ (సి) తిలక్ (బి) అక్షర్ 14బీ ఫెరీరా (నాటౌట్) 30బీ మిల్లర్ (నాటౌట్) 20బీ ఎక్స్‌ట్రాలు 22బీ మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 213. వికెట్ల పతనం: 1-38, 2-121, 3-156, 4-160. బౌలింగ్:అర్ష్ దీప్ 4-0-54-0, బుమ్రా 4-0-45-0, వరుణ్ 4-0-29-2, అక్షర్ 3-0-27-1, పాండ్యా 3-0-34-0, దూబే 2-0-18-0. భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 17బీ గిల్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) ఎన్‌గిడి 0బీ అక్షర్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) బార్ట్‌మన్ 21బీ సూర్యకుమార్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 5బీ తిలక్ (సి) మార్క్‌రమ్ (బి) ఎన్‌గిడి 62బీ పాండ్యా (సి) బ్రెవిస్ (బి) సిపామ్లా 20బీ జితేశ్ (సి) బార్ట్‌మన్ (బి) సిపామ్లా 27బీ దూబే (బి) బార్ట్‌మన్ 1బీఅర్ష్ దీప్ (సి) మిల్లర్ (బి) బార్ట్‌మన్ 4బీ వరుణ్ (సి) మార్క్‌రమ్ (బి) బార్ట్‌మన్ 0బీ బుమ్రా (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 5బీ మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 162. వికెట్ల పతనం: 1-9, 2-19, 3-32, 4-67, 5-118, 6-157, 7-158, 8-162, 9-162, 10-162. బౌలింగ్: ఎన్‌గిడి 3.1-0-26-2, యాన్సెన్ 4-0-25-2, సిపామ్లా 4-0-46-2, ఫెరీరా 1 -0-14-0, బార్ట్‌మన్ 4-0-24-4, లిండే 3-0-23-0.అర్ష్‌దీప్ 13 బంతుల ఓవర్! 6, వైడ్, వైడ్, 0, వైడ్, వైడ్, వైడ్, 1, 2, 1, వైడ్, 1...అర్ష్ దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్లో 13 బంతుల వరుస ఇది! దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ వేసినఅర్ష్ దీప్ ఏకంగా 7 వైడ్‌లు వేశాడు. తొలి బంతిని డికాక్ లాంగాఫ్ మీదుగా భారీ సిక్సర్ బాదగా... మిగతా 5 లీగల్ బంతులను కూడా చక్కగా వేసిన అతను 5 పరుగులే ఇచ్చాడు. అయితే మంచు కారణంగా బంతిపై పట్టుతప్పి అతను వేసిన వైడ్‌లు భారత శిబిరంలో అసహనాన్ని పెంచాయి.

సిటీ టీమ్ అంటే దేశంలోని అన్ని టీమ్‌లకు హడల్!

ఆటకు మన వద్ద ఏమాత్రం లేని ఆదరణ

ఇక ముందైనా మార్పు వస్తుందా..?

ప్రతిభను ప్రోత్సహిస్తూ టోర్నీలో నిర్వహిస్తే సాధ్యమే..



ఫుట్‌బాల్ దిగ్గజం, ఆల్‌టైమ్ గ్రేట్ లయోనల్ మెస్సీ మన భాగ్యనగరానికి వస్తున్నాడు. ఈ ప్రకటన వచ్చిన నాటి నుంచి అతడి రాకపై పలు రకాలుగా చర్చ.. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్జెంటీనా స్టార్ ప్లేయర్ మెస్సీతో ఆడేందుకు సిద్ధమవుతున్నారు. అతడి ఈవెంట్ కోసం భారీ ధరతో టికెట్లున్నా వెనక్కి తగ్గకుండా అతడిని చూసేందుకు అభిమానులు ఎగబడిపోతున్నారు. శనివారం జరిగే ఈ షో కోసం టికెట్లన్నీ అమ్ముడుపోవడంతో ఉప్పల్ స్టేడియం హౌస్‌ఫుల్ కావడం ఖాయం. కానీ మెస్సీ మాయ 3 గంటల్లో ముగిసిపోతుంది. ఆ తర్వాత మన వద్ద అసలైన ఫుట్‌బాల్ ఏమిటో కనిపిస్తుంది. ఒక అసాధారణ ఆటగాడిపై అభిమానం ఉండటం సరే కానీ.. మన వద్ద ఆటకు ఏమాత్రం ఆదరణ ఉందనేది ఆసక్తికరం. మెస్సీ షో కారణంగా ఇక్కడ ముస్ముందు ఏదైనా మార్పు కనిపిస్తుందా అనేది చర్చనీయాంశం. ఎస్ఏ రహీమ్, నయీముద్దీన్, తులసీదాస్ బలరామ్, పీటర్ తంగరాజ్, షాహిద్ వసీమ్, మొహమ్మద్ హబీబ్, షబ్బీర్ అలీ, జుల్ఫికర్ అలీ.. ఒకరా, ఇద్దరా ఎంతో మంది హైదరాబాద్ దిగ్గజాలు భారత ఫుట్‌బాల్‌ను సుదీర్ఘ కాలం నడిపించారు. 1950వ, 1960వ దశకాల్లో భారత జట్టు మొత్తం హైదరాబాద్ ఆటగాళ్లతోనే కనిపించేది. మన సిటీ పోలీస్ టీమ్ అంటే దేశంలోని ఏ జట్టుకైనా హడల్. సంతోష్ ట్రోఫీ, డ్యురాండ్ కప్, రోవర్స్ కప్.. టోర్నీ ఏదైనా విజేత హైదరాబాద్ జట్టు మాత్రమే. ఒలింపిక్స్ క్రీడల్లో భారత అత్యుత్తమ ప్రదర్శనగా నాలుగో స్థానం 1956 మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో వచ్చింది. ఈ టీమ్‌లో ఎనిమిది మంది హైదరాబాద్ ఆటగాళ్లు ఉండటం విశేషం. మొత్తంగా 1948 నుంచి చూస్తే మన నగరం నుంచి 14 మంది ఒలింపియన్లు, 21 అంతర్జాతీయ ఫుట్‌బాలర్లు, 9 మంది కోచ్‌లు తమ ప్రతిభతో భారత ఫుట్‌బాల్‌పై చెరగని ముద్ర వేశారు. ఇదంతా ఘనమైన గతం. 1980వ దశకంలోకి వచ్చేసరికి ఆటలో ఆ కళ తప్పింది. వేర్వేరు కారణాలతో ఆటగాళ్ల ప్రదర్శన స్థాయి పడిపోతూ వచ్చింది. హైదరాబాద్ పోలీస్ టీమ్ కూడా బలహీనంగా మారిపోవడంతో ఫలితాలు రావడం ఆగిపోయాయి. ఆపై బెంగాల్, కేరళ జట్లు ఆటలో పూర్తిగా ఆధిపత్యం సాధించడం మొదలైంది. వీటికి తోడు గోవాతో పాటు ఈశాన్య రాష్ట్రాలు కూడా బలంగా దూసుకొచ్చాయి. మెలమెల్లగా హైదరాబాద్ ఫుట్‌బాల్ చివరి దశకు వచ్చేసింది. కనీసం ప్రతిభాన్వేషణ లేకపోవడం, టోర్నీల నిర్వహణ జరగకపోవడంతో సహజంగానే ఇక్కడ ఫుట్‌బాల్ మరింతగా దిగజారిపోయింది. 1962లో ఏషియన్ గేమ్స్‌లో ఎస్ఏ రహీమ్ జట్టు ఐఎస్ఎల్‌తో పెరిగిన ఆసక్తి.. దాదాపు రెండు దశాబ్దాల పాటు హైదరాబాద్ నగరంలో ఫుట్‌బాల్ నామ్‌కే వాస్తేగానే నడిచింది. అయితే అదృష్టవశాత్తూ కొత్త తరంలో మళ్లీ ఆటపై కాస్త ఆసక్తి పెరగడంతో పాటు అవకాశాలు రావడం మొదలు పెట్టాయి. ముఖ్యంగా పలు కార్పొరేట్ స్కూల్స్ ఫుట్‌బాల్‌ను ప్రోత్సహిస్తూ ప్రత్యేకంగా టీమ్‌లు తయారు చేసి జాతీయ స్థాయి పోటీల్లో బరిలోకి దించడంతో మళ్లీ హైదరాబాద్ పేరు వినిపించడం మొదలైంది. ప్రతిష్టాత్మక ఐ%-%లీగ్‌లో నగరానికి చెందిన 'శ్రీనిధి' దక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ సత్తా చాటుతూ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్)లో హైదరాబాద్ టీమ్ ఉండటం కూడా ఇక్కడి ఆటకు గుర్తింపు తెచ్చింది. ఈ టీమ్‌లో నేరుగా స్థానిక ఆటగాళ్లు లేకపోయినా హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్(హెచ్ఎఫ్‌సీ) ఇక్కడ అందరిలో ఆసక్తిని పెంచడంలో సఫలమైంది. గచ్చిబౌలి స్టేడియంలో ఐఎస్ఎల్ మ్యాచ్‌లకు వచ్చిన ఆదరణే అందుకు నిదర్శనం. దీంతో పాటు పలు ఫుట్‌బాల్ క్లినిక్‌లు, క్యాంప్‌ల ద్వారా హెచ్ఎఫ్‌సీ యువ ఆటగాళ్లకు మంచి అవకాశాలు కల్పించింది. దురదృష్టవశాత్తూ ఆర్థిక పరమైన కారణాలతో ఐఎస్ఎల్‌కు హెచ్ఎఫ్‌సీ దూరమైనా.. అది ఇక్కడ ఉన్నన్నాళ్లు మంచి ప్రభావం చూపగలిగింది. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో భారత జట్టు ప్రైవేట్ క్లబ్‌ల చొరవతో. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ఫుట్‌బాల్‌పై తన ఆసక్తిని ప్రదర్శిస్తున్నా గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదు. తెలంగాణ జట్టు జూనియర్ స్థాయిలో విజయం సాధించి వచ్చి సీఎంను కలిసిన తర్వాత ఆయన ఆటను అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఎల్బీ స్టేడియంను ఫుట్‌బాల్‌కు కేంద్రంగా మారుస్తామని చెప్పినా.. మైదానం ఎప్పటిలాగే సౌకర్యాల లేమితో కనిపిస్తోంది. జింఖానా మైదానంలో కూడా చాలా పరిమితంగానే ఆడేందుకు అవకాశం లభిస్తోంది. ఏళ్లుగా టోర్నీల నిర్వహణకు ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు. ఇలాంటి స్థితిలో 'శ్రీనిధి' యాజమాన్యం ఆటకు అండగా నిలుస్తోంది. అక్కడి మైదానాల్లో ప్రాక్టీస్, టోర్నీల నిర్వహణతో పాటు కుర్రాళ్లకు అవకాశాలు కల్పిస్తూ ఫుట్‌బాల్‌ను ప్రోత్సహిస్తోంది. తెలంగాణ ఫుట్‌బాల్ సంఘం సొంత డబ్బులతోనే ఆటను రక్షించే ప్రయత్నం చేస్తుండటం సానుకూల అంశం. పాతబస్తీలోని చారిత్రాత్మక అబ్బాస్ క్లబ్, బొల్లారం క్లబ్‌లతో పాటు కొన్ని పాత క్లబ్‌లు మాత్రమే ఇంకా ఆటను బతికిస్తున్నాయి. దేశంలో ఎక్కడ టోర్నీ జరిగినా తమ జట్లను పంపి ఆయా క్లబ్‌కు ఫుట్‌బాల్‌తో తమ బంధాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం తలచుకుంటే..

రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న వినేశ్ ఫొగాట్

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ తన రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకుంది. ఒలింపిక్స్‌లో పతకం గెలవాలనే తన కలను నేరవేర్చుకునేందుకు మనసు మార్చుకుంటున్నట్లు ఫొగాట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. కాగా 31 ఏళ్ల వినేశ్ ఫోగాట్ పారిస్ ఒలింపిక్స్‌లో తన అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంది. పతకం ఖాయమైన వేళ అనుహ్యంగా ఆమెపై వేటు పడింది. 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో నిర్దేశించిన బరువు కంటే వినేష్ ఫొగాట్ 100 గ్రాములు అధిక బరువు ఉండటంతో ఆమెపై వేటు వేశారు. దీంతో ఆమె తన ఒలింపిక్ కల నేరవేరకుండానే భారత్‌కు తిరిగిచ్చింది. ఆ తర్వాత ఉమ్మడి రజత పతకం ఇవ్వాలని వినేష్ ఫొగాట్.. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్)లో అప్పీల్ చేసింది. అయితే సీఏఎస్ వినేష్ ఫొగాట్ అభ్యర్థనను సీఏఎస్ తోసిపుచ్చడంతో ఆమెకు తీవ్ర నిరాశే ఎదురైంది.ఈ క్రమంలో ఆమె రి సోషల్ మీడియా వేదికగా ట్రైర్మెంట్ ప్రకటిస్తూ అందరికి షాకిచ్చింది. ఆ తర్వాత ఫొగాట్ హర్యానా అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ తరపున పోటీచేసి జులనా నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యునిగా ఎంపికైంది. ఇప్పుడు లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో ఆడేందుకు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది."పారిస్ ఒలింపిక్స్‌తో నా రెజ్లింగ్ జర్నీ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉన్నారు. ఆ ప్రశ్నకు ఇప్పటివరకు నేను సమాధానం చెప్పలేకపోయాను. నేను రెజ్లింగ్ మ్యాట్, ఆ ఒత్తిడి, నా లక్ష్యాల నుంచి కొన్నాళ్లపాటు దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు మళ్లీ బరిలోకి దిగాలని అనుకుంటున్నారు. నేను ఇప్పటికీ ఈ క్రీడను(రెజ్లింగ్) ప్రేమిస్తున్నాను" అని రిటైర్మెంట్ యూటర్న్ ప్రకటనలో ఫోగాట్ పేర్కొంది.ం

ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ పోటీలకు సింధు

వచ్చే ఏడాది జరిగే ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు స్టార్ ఆటగాళ్లతో భారత్ సిద్ధమైంది. ఫిబ్రవరి 3 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే భారత పురుషుల, మహిళల జట్లను భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) గురువారం ప్రకటించింది. రెండేళ్లకోసారి జరిగే ఈ పోటీల్లో మహిళల విభాగంలో భారత జట్టు డిఫెండింగ్ చాంపియన్‌కాగా... పురుషుల విభాగంలో టీమిండియా రెండుసార్లు కాంస్య పతకాలు సాధించింది. 'ర్యాంకింగ్, ప్రదర్శన, అనుభవం ఆధారంగా జట్లను ఎంపిక చేశాం. మహిళల జట్టును రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు ముందుండి నడిపిస్తుంది' అని 'బాయ్' ఒక ప్రకటనలో తెలిపింది. పురుషుల జట్టులో భారత నంబర్‌వన్, ప్రపంచ 13వ ర్యాంకర్ లక్ష్య సేన్‌తోపాటు ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిదాంబి శ్రీకాంత్, రైజింగ్ స్టార్స్ ఆయుశ్ శెట్టి, హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి ఉన్నారు. భారత మహిళల బ్యాడ్మింటన్ జట్టు: పీవీ సింధు, ఉన్నతి హుడా, తన్వీ శర్మ, రక్షిత శ్రీ, మాళవిక బన్సోద్, ట్రెసా జాలీ, పుల్లెల గాయత్రి, ప్రియా కొంజెంగ్‌బమ్, శ్రుతి మిశ్రా, తనీషా క్రాస్టో. భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు: లక్ష్య సేన్, ఆయుశ్ శెట్టి, కిదాంబి శ్రీకాంత్, ప్రణయ్, తరుణ్ మన్నేపల్లి, సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి, పృథ్వీ కృష్ణమూర్తి రాయ్, సాయిప్రతీక్, హరిహరన్.

ప్రొ హాకీ లీగ్ విజేతలకు ఒలింపిక్ బెర్త్

2028 ఒలింపిక్స్ అర్హత ప్రక్రియకు ఐఓసీ ఆమోదం

2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే హాకీ జట్లను ఎంపిక చేసే ప్రక్రియను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ) గురువారం వెల్లడించింది. విశ్వక్రీడల్లో పురుషుల, మహిళల విభాగాల్లో 12 జట్ల చొప్పున పోటీ పడనుండగా... ఆతిథ్య జట్టు హోదాలో అమెరికా నేరుగా పాల్గొననుంది. ఇక మిగిలిన 11 జట్లను ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్, ఐదు కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌ల ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేయనున్నారు. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ 2025%-26, 2026-%27 సీజన్‌లలో విజేతగా నిలిచిన జట్లు విశ్వక్రీడలకు ఎంపికవుతాయి. ఒకవేళ రెండు సీజన్‌లలో ఒకే జట్టు విజేతగా నిలిస్తే... రెండో సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టు ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తుంది. కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జట్లు కూడా విశ్వక్రీడలకు అర్హత పొందుతాయి. ఒకవేళ కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు అప్పటికే ప్రొ లీగ్ ప్రదర్శన ఆధారంగా ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటే... తదుపరి స్థానంలో ఉన్న జట్టుకు ఆ అవకాశం దక్కుతుంది' అని ఎఫ్ఐహెచ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 2028 ఆరంభంలో ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లను సైతం నిర్వహించనున్నారు. ఇందులో పురుషుల, మహిళల విభాగాల్లో 16 జట్ల చొప్పున పాల్గొననున్నాయి. ఇందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటాయి.

యువ భారత్ బోణీ అదిరింది.. యూఏఈపై

ఏకంగా 234 రన్స్ తేడాతో విజయం

పురుషుల అండర్-19 ఆసియా కప్‌ను యువ భారత్ ఘనంగా మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో యూఏఈను చిత్తు చిత్తుగా ఓడించింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(171) భారీ శతకంతో కదం తొక్కిన వేళ భారత జట్టు అండర్-19లో అత్యధిక స్కోరు చేయడమే కాకుండా భారీ విజయాన్ని నమోదు చేసింది. దుబాయ్‌లో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగ 234 పరుగుల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన యువ భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ ఆయుశ్ మాత్రే(4)త్వరగానే అవుటయ్యాడు. కానీ, కొంతకాలంగా రికార్డుల వేట కొనసాగిస్తున్న వైభవ్ సూర్యవంశీ మరోసారి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. యూఏఈ బౌలర్లను ఊచకోతకోస్తూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 95 బంతుల్లో 171 రన్స్ చేశాడు. అతని తర్వాత ఆరోన్ జార్జ్(69), విహాన్ మల్హోత్రా(69) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో చివరికి భారత్ 50 ఓవర్లలో 433/6 స్కోరు చేసింది. అండర్-19లో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. రేపు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ.. మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం నగరానికి! 2004లో స్కాట్లాండ్‌పై చేసిన స్కోరు(425/3) ఇప్పటివరకు అత్యధికంగా ఉండగా భారత్ 21 ఏళ్ల తర్వాత దాన్ని బద్దలుకొట్టింది. అనంతరం భారత బౌలర్ల ధాటికి యూఏఈ విలవిలలాడిపోయింది. 50 ఓవర్లలో ఆ జట్టు 199/7 స్కోరుకే పరిమితమైంది. ఉద్దిశ్ సురి(78 నాటౌట్), పృథ్వీ(50) రాణించగా..మిగతా వారు క్రీజులో నిలువలేకపోవడంతో యూఏఈ భారీ ఓటమిని మూటగట్టుకుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com